## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:195 | ఆదివారం ఫిబ్రవరి 8, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఇది గ్రేట్ న్యూస్..

## ట్రంప్‌నకు థాంక్స్: మోదీ

- భారత్--అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారు
- ఇది రెండు దేశాలకు గ్రేట్ న్యూస్ అని ప్రధాని మోదీ వ్యాఖ్య
- ఒప్పందానికి కృషి చేసినందుకు ట్రంప్‌కు మోదీ కృతజ్ఞతలు
- భారత ఉత్పత్తులపై 50% సుంకాలు ? 18%కు తగ్గింపు
- భారత్ నుంచి 500 బిలియన్ డాలర్ల దిగుమతులకు అమెరికా అంగీకారం
- భారత ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ అవకాశం



భారత్– అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. ఇరుదేశాలు చేసిన సంయుక్త ప్రకటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు . ఇది ఇరుదేశాలకు గుడ్ న్యూస్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.
“భారత్, అమెరికాలకు ఇది మంచి శుభవార్త. ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేశాం. మన దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం, వ్యక్తిగత నిబద్ధతతో కృషి చేసిన ట్రంప్‌నకు కృతజ్ఞతలు. ఇది మన భాగస్వామ్యం, పెరుగుతున్న నమ్మకం, చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది భారత్‌లోని రైతులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలు సృష్టిస్తుంది. ఇది ‘మేక్ ఇన్ ఇండియా’ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దీనిద్వారా మహిళలు, యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి” అని మోదీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. 2లో..

## నడి సంద్రంలో చమురు స్మగ్లింగ్.. పట్టుకున్న కోస్ట్‌గార్డ్



నడి సముద్రంలో చమురు స్మగ్లింగ్ చేస్తున్న ఓ ముఠాను భారత కోస్ట్‌గార్డ్ సిబ్బంది సమర్థవంతంగా అడ్డుకున్నారు. ముంబయికి 100 నాటికల్ మైళ్ల దూరంలో నిర్వహించిన ఆపరేషన్‌లో మూడు నౌకలను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భారత ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ లో అనుమానస్పద కదలికలను కోస్ట్‌గార్డ్ అధికారులు గుర్తించారు. దీంతో సమీపంలోని ఓడల రాకపోకలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో మూడు నౌకలను అడ్డుకుని తనిఖీ నిర్వహించారు. సిబ్బందిని విచారించారు. ఈ క్రమంలో చమురు స్మగ్లింగ్ బండారం బయటపడింది. ప్రస్తుతం ఘర్షణలు జరుగుతున్న వివిధ దేశాల నుంచి తక్కువ ధరకు చమురును సేకరించి 2లో..

## హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం



హైదరాబాద్: నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ నుంచి దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. మొదటి అంతస్తులోని కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగి భవనానికి వ్యాపించాయి. దీంతో కార్యాలయంలోని సిబ్బంది బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. ఐదు ఫైరింజన్లతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదానికి షార్ట్‌సర్క్యూటే కారణంగా తెలుస్తోంది. ఘటనాస్థలికి నార్త్‌జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. 2లో..

## కూటమి ప్రభుత్వం విజయాలు మరో 20 ఏళ్లు కొనసాగాలి: రామ్మోహన్ నాయుడు



రాజమహేంద్రవరం: 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు(ఝఎఎశీష్ట్రుఱఅ చీఝఱసబ) అన్నారు. రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వికసిత్ భారత్ దిశగా ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్నో సంస్కరణలు చేశారని చెప్పారు. రాజకీయాలు పక్కన పెట్టి 120 కోట్ల మంది భవిష్యత్‌ను నిర్దేశించే విధంగా, యువత ఆశయాలు, ఆకాంక్షలు ప్రతిబింబించేలా బడ్జెట్ నిర్మాణం సాగిందని పేర్కొన్నారు. వచ్చే 20ఏళ్లు 7శాతం వృద్ధి రేటు కొనసాగించేలా నిర్మలా సీతారామన్ బడ్జెట్ రూపొందించారని చెప్పారు.
రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులకు రూ.10,134 కోట్లు, అమరావతి కోసం రూ.1,120 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారని తెలిపారు. 2లో..

## కాంగ్రెస్‌ను ఓడించేందుకు భాజపా, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం: సీఎం రేవంత్‌రెడ్డి

- పరిగిలో జరిగిన బహిరంగ సభలో సీఎం ప్రసంగం
- రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతోంది అని వెల్లడి
- అప్పులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం
- ఎన్నికల్లో పోటీ చేయలేక చీకటి ఒప్పందాలకు దిగుతున్నాయని విమర్శ
- ఫెవికాల్ బంధంలా భాజపా--బీఆర్ఎస్ కలిశాయి అని వ్యాఖ్య

పరిగి: రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. “గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నాం. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది.
భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే.. పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలి?మోదీని చూసి ఓటేస్తే.. గల్లీ భాజపా నేతలు పనిచేయకపోతే మోదీని అడగలేము కదా?పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. 2లో..



## ఏపీలో సరికొత్త సాంకేతిక విప్లవం.. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం

- ఏపీలో సరికొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం
- అమరావతిలో ‘క్వాంటమ్ వ్యాలీ’ భవనానికి శంకుస్థాపన
- తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో 50 ఎకరాల్లో నిర్మాణం



అమరావతి: దేశ భవిష్యత్తు సాంకేతిక రంగాన్ని మలుపు తిప్పే చరిత్రాత్మక ఘట్టానికి అమరావతి వేదికగా ముందడుగు పడింది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రూపొందించిన ‘అమరావతి క్వాంటమ్ వ్యాలీ’ భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడింది. దీని ద్వారా దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం రాష్ట్రానికి రానుంది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో ‘క్వాంటమ్ వ్యాలీ’ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీని కోసం ప్రభుత్వం 50ఎకరాలు కేటాయించింది. 2లో..

## మోదీ తెచ్చిన గ్రామ్ జీ చట్టం దుర్మార్గం



- ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసింది
- గాంధీ పేరు తొలగించడం జాతిపితకు అవమానం
- రాష్ట్రంపై 5 వేల కోట్ల అదనపు భారం
- కాంట్రాక్టర్ల కోసమే కొత్త ఉపాధి చట్టం
- పాత పథకం పునరుద్ధరణ వరకు పోరాటం

తిరుపతి జిల్లా కోటపోలూరులో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి రచ్చబండ నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని షర్మిల రెడ్డి విమర్శించారు. పథకం నుండి గాంధీ పేరు తొలగించడం దారుణమని, మోదీ అభినవ గాడ్సేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 2లో..

## కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పాతాళానికి పడిపోయాయి: హరీశ్‌రావు



2లో..

## కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. రేవంత్‌రెడ్డిని అడ్డుకున్నదెవరు?: కిషన్‌రెడ్డి



2లో..

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో వార్డుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ

**కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించండి**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):** చొప్పదండి పురపాలక సంఘం ఎన్నికలలో భాగంగా 1,2,5,11,13 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు మద్దతుగా చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం గారు సుడిగాలి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటేసి చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు. చొప్పదండి పట్టణంలో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తున్నామని అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. కార్యక్రమలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి బీజేపీ అభ్యర్థి డా. కొత్తపల్లి అనిత గెలుపుకు గడపగడప ప్రచారం

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తరుణ్ జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 7, 2026 :**





కాగజ్‌నగర్ పట్టణం 29వ వార్డ్‌లో, మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి బీజేపీ అభ్యర్థి డా. కొత్తపల్లి అనిత విజయాన్ని సాధించడానికి గడపగడప ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం జిల్లా బిజెపి సీనియర్ నాయకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ,ప్రజల సేవలను గుర్తించే అభ్యర్థిని మాత్రమే ఎన్నుకోవడం ద్వారా వార్డు అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు."బీజేపీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడం ద్వారా పార్టీ సామర్థ్యాన్ని ప్రజలకు చూపించవచ్చు" అని వారు చెప్పారు.ఈ ప్రచారంలో వార్డు పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పాల్గొని అభ్యర్థుల విజయాన్ని నిర్ధారించేందుకు ఉత్సాహంగా ప్రయత్నించారు.

## జనసేన పార్టీ గాజు గ్లాసుకే నిర్ణయం తీసుకున్న 16వ వార్డు ఓటర్స్:జనసేన పార్టీ 16 వ వార్డు అభ్యర్థి కొర్ర చందు నాయక్

**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి. 7 దేవరకొండ. నల్గొండ జిల్లా**



దేవరకొండ పట్టణం 16వ వార్డు జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థి కొర్ర చందు నాయక్ ప్రచారం నిర్వహించడం జరిగింది. 16 వార్డులో గాజు గ్లాసుకి ఓటు వేసి గెలిపించుకుంటామని అన్నారు అనంతరం చందు నాయక్ మాట్లాడుతూ దేవరకొండలో జనసేన పార్టీ బలపడుతున్న విషయం తెలుసుకొని వివిధ పార్టీలు జనసేన పార్టీపై వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని అన్నారు ఎన్ని విషం చిమ్మిన ప్రజలు రాజకీయ నాయకులు కంటే తెలివిగలవారు వారికి తెలుసు ఎవరికి ఓటు వేస్తే న్యాయం జరుగుతుందని ఓటర్లు ఆల్రెడీ నిర్ణయించుకున్నారు మీరు ఓటర్లకు ఎన్ని మధ్య పెట్టిన అబద్ధాలాడిన రాబోయే రోజులు జనసేన పార్టీ దేవరకొండ ఖిల్లా పై రేపరెపలాడబోతుందని అన్నారు 16 వార్డు ఓటర్లందరికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో సరికొత్త సాంకేతిక విప్లవం.. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం

మొదటిపేజీ తరువాయి

కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

భారతదేశపు మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావడానికి ఐబీఎం, టీసీఎస్, ఎల్అండ్‌టీ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సర్స్, కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ లాంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ చోటు దక్కనుంది.

ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలపాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును సీఎం చంద్రబాబు తలపెట్టారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకో సిస్టం విస్తరణ, లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారు. ఆగస్టు నాటికి క్వాంటమ్ వ్యాలీ భవనం సిద్ధం చేసి, డిసెంబరు కల్లా క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రపంచంలో బోస్టన్, సింగపూర్, షాంఘై లాంటి క్వాంటం కేంద్రాలతో సమానంగా ఇది నిలవనుంది.

## కూటమి ప్రభుత్వం విజయాలు మరో 20 ఏళ్లు కొనసాగాలి: రామ్మోహన్ నాయుడు

మొదటిపేజీ తరువాయి

కేంద్రం సాయంతో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ విజయాలు మరో 20 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని, పండ్లు కాసే సమయానికి కసాయికి అప్పగించవద్దని విజ్ఞప్తి చేశారు. పోలవరం నిర్మాణం సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ జనవరిలో రూ.52 కోట్లు లాభాలు సాధించిందని గుర్తు చేశారు.

# కాంగ్రెస్‌ను ఓడించేందుకు భాజపా, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం: సీఎం రేవంత్‌రెడ్డి




తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది. కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. గోదావరి జలాల ముసుగులో రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది" అని సీఎం హామీ ఇచ్చారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

## ఓటర్ సమ్మతితో తొలగింపు ప్రక్రియ కొనసాగుతుంది : తాసిల్దార్ గోపాల కృష్ణ,




**పినపాక, ఫిబ్రవరి 7,జన సముద్రం న్యూస్.** ఒకే ఓటర్‌కు రెండు చోట్ల ఓటింగ్ కార్డులు ఉన్నట్లయితే వాటిలో ఒక కార్డును తొలగిస్తున్నామని తాసిల్దార్ గోపాల కృష్ణ, కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం పినపాక మండల తాసిల్దార్ కార్యాలయంలో ఈ ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. కలెక్టర్, ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు డబుల్ ఓటింగ్ కార్డుల గుర్తింపు, తొలగింపు చర్యలు చేపట్టామని, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు అయి ఉంటే, ఆ వివరాలు సంబంధిత అధికారిక సైట్‌లో అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు.ఆ వివరాల ఆధారంగా సంబంధిత ఓటర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించి, వారి సమ్మతితో ఒక ఓటును మాత్రమే కొనసాగించి, మిగిలిన ఓటును తొలగిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రక్రియ వల్ల ఓటర్ల జాబితా మరింత పారదర్శకంగా మారుతుందని, ఎన్నికల నిర్వహణలో గందరగోళం తగ్గుతుందని అధికారులు పేర్కొన్నారు.ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకుని, ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే తాసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.

# ఇది గ్రేట్ న్యూస్.. ట్రంప్‌నకు థాంక్స్: మోదీ

మొదటిపేజీ తరువాయి

భారత్ – అమెరికా... మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారు

తాజా ఒప్పందం నేపథ్యంలో భారత ఉత్పత్తులపై ఉన్న 50శాతం సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని తెలిపింది. ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ తెరుస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దీన్ని చరిత్రాత్మక విజయంగా అభివర్ణించారు.

## నడి సంద్రంలో చమురు స్మగ్లింగ్.. పట్టుకున్న కోస్ట్‌గార్డ్

మొదటిపేజీ తరువాయి

పెద్దమొత్తంలో దానిని అక్రమంగా రవాణా చేసేందుకు ఈ ముఠా కొత్త విధానాన్ని రూపొందించిందని కోస్ట్‌గార్డ్ అధికారులు పేర్కొన్నారు. ఈ చమురును అంతర్జాతీయ జలాల్లో నుంచి మోటార్ ట్యాంకర్ల ద్వారా తరలిస్తున్నట్లు తెలిపారు. ఇలా చేస్తూ భారత్‌తో సహా తీర ప్రాంత రాష్ట్రాలకు చెల్లించాల్సిన కస్టమ్స్ సుంకాలను ఎగ్గొడుతున్నట్లు అధికారులు గుర్తించారు.వివిధ దేశాల్లో పనిచేసే హ్యాండ్లర్ల నెట్‌వర్క్ ద్వారా ఈ ముఠా నడుస్తుందని గుర్తించినట్లు తెలిపారు. ఎవరికీ పట్టుబడకుండా ఉండేందుకు తరచూ ఓడల గుర్తింపులను మారుస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఇక, నౌకలను అదుపులోకి తీసుకొని.. తదుపరి దర్యాప్తు కోసం ముంబయికి తీసుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ముఠా సభ్యులను స్థానిక పోలీసులకు అప్పగించనున్నట్లు వెల్లడించారు. పట్టుబడిన నౌకల యజమానులు విదేశాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు.

# మోదీ తెచ్చిన గ్రామ్ జీ చట్టం దుర్మార్గం

మొదటిపేజీ తరువాయి

కొత్తగా తెచ్చిన వీబీ గ్రామ్ జీ చట్టం పేదల పొట్టగొట్టేలా ఉందని, దీనికి మన్రేగాకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎద్దేవా చేశారు. మన్రేగాలో పనులను గ్రామసభలు నిర్ణయించేవని, కొత్త చట్టంలో కేంద్రమే నిర్ణయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధిలో ఊపిరి తీయడమే కేంద్రం లక్ష్యమని, 125 రోజుల పని కల్పన పచ్చి అబద్ధమని తెలిపారు.

గ్రామ్ జీ చట్టం వల్ల ఏపీపై 5 వేల కోట్ల అదనపు భారం పడుతుందని, ఇప్పటికే అప్పుల్లో ఉన్న రాష్ట్రం ఈ భారాన్ని మోయలేదని షర్మిల రెడ్డి పేర్కొన్నారు. దీనికి చంద్రబాబు మద్దతు ఇవ్వడం దుర్మార్గమని విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో 50 లక్షల జాబ్ కార్డులు తొలగించారని, వైఎస్ఆర్ హయాంలో 1.10 కోట్ల కార్డులు ఉండేవని గుర్తుచేశారు. బడా కాంట్రాక్టర్ల కోసమే ఈ కొత్త చట్టం తెచ్చారని, పని గంటలను 12 గంటలకు పెంచడం దారుణమని ధ్వజమెత్తారు. పాత పథకాన్ని పునరుద్ధరించేవరకు కాంగ్రెస్ పోరాటం ఆపదని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పాతాళానికి పడిపోయాయి: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

గజ్వేల్ : కేసీఆర్ పాలన వల్లే తెలంగాణ రాష్ట్రంలో భూముల ధరలు పెరిగాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక భూముల ధరల పాతాళానికి పడిపోయాయని విమర్శించారు. గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్ రావు పాల్గొన్నారు. "ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. కేసీఆర్ తీసుకువచ్చిన ఎన్నో మంచి పథకాలను బంద్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు యూరియా దొరకని పరిస్థితి. కాళేశ్వరం ప్రాజెక్టుతోనే మెదక్ జిల్లాకు నీరు అందుతోంది" అని అన్నారు.

బీఆర్ఎస్–కాంగ్రెస్ వర్గీయుల ఘర్షణ

హరీశ్‌రావు ప్రచారానికి రాక ముందే గజ్వేల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరు వర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. పోలీసులు ఇరువర్గాల కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు ద

## కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. రేవంత్‌రెడ్డిని అడ్డుకున్నదెవరు?: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి (ఖఅంష్త్రుఅతీవ౹ఎఎ) డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా? ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు.కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

సర్ సిల్క్ కాలనీలోకాలువల శుభ్రత

## మున్సిపల్ అధికారుల స్పందన,కార్మికుల చర్యకు కాలనీ వాసులు కృతజ్ఞతలు

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తరుణ్ జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 7, 2026 :**



కాగజ్‌నగర్ పట్టణంలోని సర్ సిల్క్ కాలనీ, వార్డు నెంబర్--3 లో పారిశుద్ధ్య సమస్యలు ఎదుర్కొంటున్న కాలువల కోసం మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించారు.అధికారుల మార్గదర్శకతలో మున్సిపల్ కార్మికులు మురుగు నీరు, చెత్తను పూర్తిగా తొలగించి కాలువలను శుభ్రం చేశారు.ఈ చర్యల ద్వారా దోమల సమస్య తగ్గి, కాలనీలో దుర్వాసన కూడా తగ్గి ప్రజలకు ఊరట కలిగింది.వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరించిన మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కార్మికుల కృషికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా అవగాహన కార్యక్రమం

**●పాల్గొన్న జీసీడీవో ఎస్. సునీత గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్**

ఎల్కతుర్తి ఫిబ్రవరి 07 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండలం వల్భాపుర్ గ్రామంలో బాలికా సాధికారత కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్భపూర్‌లో బాల్య వివాహాలు నిషేధం అనే అంశంపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీసీడీవో ఎస్. సునీత, గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినులు, తల్లిదండ్రులు, గ్రామస్తులకు కీలక సందేశాలు అందించారు. ఈ సందర్భంగా జీసీడీవో ఎస్. సునీత మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. బాల్య వివాహాల కారణంగా బాలికల విద్య అర్ధాంతరంగా నిలిచిపోవడం, ఆరోగ్య సమస్యలు, కుటుంబ బాధ్యతల భారం పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. బాల్య







వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాల నిరోధక చట్టం--2006 ప్రకారం నేరస్థులకు కఠిన శిక్షలు విధించబడతాయని స్పష్టంచేశారు. ఎలాంటి బాల్య వివాహాల సమాచారం లభించినా వెంటనే సంబంధిత అధికారులకు తెలియ జేయాలని కోరారు.

గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికల విద్యే గ్రామాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రతి బాలిక చదువులో కొనసాగి, స్వయం ఆధారంగా ఎదగాల్సిన అవసరం ఉందని, బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థులంతా కలిసి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ బాల్య వివాహాల నివారణకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు బాల్య వివాహాల దుష్పరిణామాలపై వివరాలు తెలియజేస్తూ, విద్యను కొనసాగించటం ద్వారా మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని సూచించారు. విద్యార్థినులు తమ సందేహాలను అతిథులను అడిగి, చట్టపరమైన అంశాలపై అవగాహన పొందారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేవరకొండ మున్సిపాలిటీలో





**●కాంగ్రెస్ విజయం ఖాయం**
**●అభివృద్ధి, సంక్షేమం, ప్రజల గౌరవం**
**●కాంగ్రెస్ పాలనతోనే సాధ్యం**
**●ప్రజల నమ్మకమే మా బలం**
**●ప్రజల ఆశయాలే మా మార్గదర్శకం**

జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి. 7.దేవరకొండ. నల్గొండ జిల్లా.

రాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని 20వ,15వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పున్న శైలజ వెంకటేశ్వర్లు, జువేరియా తబస్సుం గెలుపును ఆకాంక్షిస్తూ,స్థానిక నాయకులు, డీసీసీ. జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారితో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి,ఎన్నికల నమునా బ్యాలెట్ లోమీఅమూల్యమైన.ఓటు హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, దేవరకొండ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజ్, పారిశుద్ధ్యం వంటి అంశాలపై స్పష్టమైన హామీలు ఇచ్చారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వార్డులో సమగ్ర అభివృద్ధిని సాధిస్తుందని, ప్రజల ఆశీర్వాదంతో మరింత బలంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందన, ఆదరణ ఈ ప్రచారానికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి.

అనంతరం దేవరకొండ పట్టణంలోని విష్ణు కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం పేరుతో సర్పంచ్ శాంతమ్మ సస్పెండ్ చేయడం సరైనది కాదు

## :సమాచార హక్కు సేవా సొసైటీ.ఫౌండర్ నేషనల్ ప్రెసిడెంట్ కే. బాబురామ్

**●సర్పంచ్ శాంతమ్మ విషయంలో పునఃసమీక్ష చేయాలి**

జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి. 7.దేవరకొండ. నల్గొండ జిల్లా

శంకర్‌పల్లి మండలం, మోకీళ్ల తండా ప్రజల తరఫున ప్రజలే నేరుగా ఎన్నుకున్న సర్పంచ్ శాంతమ్మను "ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం" అనే కారణంతో సస్పెండ్ చేయడం అత్యంత అన్యాయమని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ.సమాచార హక్కు సేవా సొసైటీ.ఫౌండర్ ఉ నేషనల్ ప్రెసిడెంట్ కే. బాబురామ్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సర్పంచ్ శాంతమ్మ ఏదైనా తప్పు చేసి ఉంటే, ముందుగా మందలించి, మార్గదర్శనం చేసి ఉంటే సరిపోయేదని, రెండు నెలలు కూడా గడవక ముందే సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన



అభిప్రాయపడ్డారు. ప్రజలు నమ్మకంతో ఎన్నుకున్న మహిళా ప్రజాప్రతినిధిపై ఈ స్థాయిలో చర్యలు తీసుకోవడం అమాయక ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని తెలిపారు.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలని, ప్రజలపై మరియు వారి నాయకత్వంపై దూకుడుగా వ్యవహరించకుండా మానవతా దృక్పథంతో ఆలోచించడం అవసరమని ఆయన కోరారు. ప్రజల మద్దతుతో గెలిచిన సర్పంచ్‌లను చిన్నపాటి కారణాలతో సస్పెండ్ చేస్తూ పోతే, రాష్ట్రంలో ఒక్క సర్పంచ్ కూడా ధైర్యంగా పనిచేయలేని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ, పట్టు విడుపులతో ముందుకు వెళ్లాలని, తప్పు జరిగితే మందలించడం వరకు పరిమితం కావాలని, కానీ ఈ రకంగా సస్పెన్షన్‌లకు పాల్పడకూడదని స్పష్టం చేస్తూ, ఈ మొత్తం అంశంపై తక్షణమే పునఃసమీక్ష చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జోరందుకున్న కాంగ్రెస్ పార్టీ 17 వార్డు అభ్యర్థి యేకుల కరుణాకర్ ప్రచారం

జన సముద్రం న్యూస్. ఫిబ్రవరి. 7.దేవరకొండ. నల్గొండ జిల్లా

దేవరకొండ మున్సిపాలిటీ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యేకుల కరుణాకర్ గెలుపుకోసం ఇంటింటా ప్రచార నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి,గుర్రపుతండ సర్పంచ్ రామావత్ సేవ నాయక్,కొత్తబావి,చెన్నారం కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థులు పిల్లి కృష్ణ యాదవ్, రామావత్ మోహన్ నాయక్ చింతకుంట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేకుల సురేష్,సి ఏ పల్లి కాంగ్రెస్ పార్టీ



యువ నాయకులు గుండాల రాజేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ యోధులు....

# ఆ...నలుగురు పోరాట యోధులు

**● మధిర మున్సిపల్ ఎన్నికలలో ఎంతోమంది ఉన్నా.... ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న ఆ నలుగురు**

జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి// గద్దల కళ్యాణ్..

పాటిబండ్ల సత్యం బాబుస్నేహశీలి, అందరివాడు, అజాతశత్రువుగా ఆదరణ గలిగిన నేతగా.. పదవులు ఉన్నా లేకున్నా పార్టీ కోసం పనిచేసే నాయకుడు సత్యంబాబుగతంలో రైల్వే బోర్డు మెంబర్ గా, శివాలయం కమిటీ చైర్మన్ గా పదవికి వన్నెతెచ్చిన నాయకుడు విద్యావంతుడుగా, విషయ పరిజ్ఞానం ఉండి, కొన్ని సందర్భాల్లో ట్రబుల్ షూటర్ గా ,కాంగ్రెస్ పార్టీ కోసం గ్రూపులు, వర్గాలకు అతీతంగా పనిచేసే నాయకుడు, సత్యం బాబుమధిర మున్సిపాలిటీ ఎన్నికలలో 2,3,9 మరియు 10డివిజన్లో బాధ్యతగా పనిచేస్తూ కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తున్న లియోధుడు సత్యంబాబు

### కర్లపూడి వాసు

నివాసం ఎక్కడైనా.. సవాసం మాత్రం మదిరే అంటూ.. ఏ ఎన్నికల వచ్చినా క్రియాశీలకంగా పని చేస్తూ గెలుపు కోసం కృషి చేసే నాయకుడు.. వారి గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం.. మధిరలో కృష్ణ మందిర అభివృద్ధి



కోసం కృషి చేస్తూ.. అవకాశం వస్తే సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సుల కోసం. వారి సేవకి అంకితం కావాలని, పదవులు ఉన్నా లేకున్నా చెప్పిన పని చేసే నాయకుడిగా అనతి కాలంలో నాయకుని మనల్ని పొందుతున్న వ్యక్తిగా కర్లపూడి వాసు

మధిర మున్సిపాలిటీ ఎన్నికలలో 4,13,14, మరియు 22డివిజన్ల పై పూర్తిస్థాయి పరిచయాలు ఉండి గెలుపు కోసం కృషి చేస్తున్న యోధుడు కర్లపూడి వాసు

### తన్నీరు రామకృష్ణ

సూర్యుడు ఉదయించక ముందే తన ప్రయాణాన్ని ప్రారంభించి నిద్రపోతున్న కార్యకర్తలను మేలుకొలుపుతూ నిత్యం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం... ఈ ఎన్నికల్లో అవకాశం రాకపోయినప్పటికీ చింతించకుండా సలహాలు సూచనలు అందిస్తూ సేవలందిస్తున్న యోధుడు తన్నీరుమదిర మున్సిపాలిటీ ఎన్నికలలో 19,20,21 మరియు 8 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తున్న యోధుడు తన్నీరు రామకృష్ణ

### కరివేద సుధాకర్

తను ఎక్కడ ఉంటే అక్కడ విజయం సాధించాలని, నిత్యం పోరాటం చేస్తూ, చుట్టుపక్కల వారిని చేతనే పరుస్తూ, పనిచేసే అవకాశం వస్తే వదిలి పెట్టని వ్యక్తిగా విద్యార్థి దశ నుండి రకరకాలుగా రూపాంతరం చెందుతూ అనతి కాలంలోనే కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న యోధుడు సుధాకర్‌మధిర మున్సిపాలిటీలో 15,16,17 మరియు 18డివిజన్లో తనకున్న పరిచయాలను తనకున్న స్నేహితులను రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసే విధంగా ప్రయత్నం చేస్తున్న మరొక యోధుడు కరివేద సుధాకర్‌కమ్మ సామాజిక వర్గంనుండి కష్టపడుతూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్న ఈ నలుగురు యోధుల కష్టం ఊరకే పోదు. ఎప్పటికో ఒకప్పుడు ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఈనెల 9న డిండిలో అప్రెంటిస్ మేళా




జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 07: డిండి :-

నాగర్ కర్నూల్ జిల్లా మరియు నల్లగొండ జిల్లా డిండి మండల పరిసర ప్రాంత ఐటిఐ చదువుకున్న యువతి,యువకులకు డిండి ప్రభుత్వ ఐటిఐలో ఈనెల 9వ తారీఖున ఉదయం 10 గంటలకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్లు డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల పైబడిన ఐటిఐ చదువుకున్న అభ్యర్థులు,నిరుద్యోగులు ఈ అప్రెంటిస్ మేళాలో పాల్గొనాలని సూచించారు.పలు గుర్తింపు పొందిన కంపెనీలు ఈ అప్రెంటిస్ మేళాలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.మేళాలో ఎంపికై అప్రెంటీస్ చేయు అభ్యర్థులకు అప్రెంటిస్ యాక్ట్ ప్రకారం స్టైఫండ్ పొందే అవకాశం ఉంటదన్నారు.మేళాలో పాల్గొనే అభ్యర్థులు వారి అప్రెంటిస్ రిజిస్ట్రేషన్ ప్రొఫైల్,సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్ తీసుకురావాలని,వివరాల కొరకు 9705182677 మొబైల్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

# బిఆర్ఎస్, మిత్రపక్షంతోనే పట్టణ అభివృద్ధి,సమస్యల పరిష్కారం



**●నిత్యం ప్రజలతో ఉండే బిఆర్ఎస్,సిపిఐ,సిపిఎం అభ్యర్థుల విజయంతోనే మధిర అభివృద్ధి**

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి// గద్దల కళ్యాణ్..

బిఆర్ఎస్ నేత వేల్పుల శివ

మధిర : బిఆర్ఎస్ ఆ పార్టీ మిత్రపక్షం సిపిఐ,సిపిఎం ప్రజా ప్రతినిధులతోని మధిర పట్టణ అభివృద్ధి,సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని బిఆర్ఎస్ నేత వేల్పుల శివ అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 20వ వార్డు సిపిఐ,సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి తన సతీమణి రామాల కవిత గెలుపును కాంక్షిస్తూ వేల్పుల శివ వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వేల్పుల శివ మాట్లాడుతూ, విద్యావంతురాలైన రామాల కవితని వార్డు ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. కవితను గెలిపిస్తే 20 వార్డులో ప్రజా సమస్యలను ముందస్తుగానే గుర్తించి పరిష్కరించామని,ప్రధానంగా వివిధ పథకాల్లో రోడ్లు, డ్రైన్లు,వీధి దీపాలు,పెన్షన్ల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.నిత్యం ప్రజలతో మమేకమై ఉండే బీఆర్ఎస్, సిపిఐ,సిపిఎం కూటమికి ప్రజా సమస్యలపై ఎక్కువ అవగాహన ఉంటుందని అలాంటిది మన అభ్యర్థులే కౌన్సిలర్ గా ఉంటే ప్రజలకి మేలు జరుగుతుందన్నారు.రామాల కవిత ఎన్నికల గుర్తు కారు గుర్తు అని మీ అమూల్యమైన ఓటు ముద్ర కారు గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# 20వ వార్డు స్వతంత్ర అభ్యర్థి చింతకాయల రాము గోల్డ్ రింగు గుర్తుకిఓటు వేసిగెలిపిద్దాం

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 8 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సీ రిపోర్టర్ అలవాల రవికుమార్

ఎన్నికల ప్రచార పత్రిక ప్రకటనస్వతంత్ర అభ్యర్థి చింతకాయల రాము గారు, రింగ్ (??) గుర్తుతో వార్డు అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని, పారదర్శకంగా సేవ చేయడం, ప్రతి ఇంటి అభివృద్ధి కోసం కృషి చేయడం మా ప్రధాన ఉద్దేశ్యం.ఇప్పటి వరకు ప్రజలతో కలిసి చేసిన సేవలను కొనసాగిస్తూ, రాబోయే రోజుల్లో మరింత



బాధ్యతతో పనిచేస్తాను. నీటి, రహదారులు, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాను. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలతో కలిసి సుమారు 100 మందికి పైగా పాల్గొన్నారు. ప్రజలు అభ్యర్థి చింతకాయల రాము గారికి తమ పూర్తి మద్దతు తెలియజేసి, వార్డు అభివృద్ధికి కలిసి పనిచేద్దామని హామీ ఇచ్చారు. అందువల్ల, రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును రింగ్ (??) గుర్తుపై వేసి స్వతంత్ర అభ్యర్థి చింతకాయల రాము గారిని గెలిపించండి. మన వార్డు అభివృద్ధి కోసం మీ మద్దతు ఎంతో అవసరం.

# 12వ తేదీన జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

- “అఖిలభారత రైతు- కూలీ సంఘం:( ఏఐకేఎంఎస్ ). జిల్లా కార్యవర్గం. అధ్యక్షుడు:సనపపొమ్మయ్య.
- ప్రధాన కార్యదర్శి: బండపల్లి వెంకటేశ్వర్లు.

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 7




మహాబూబాబాద్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్స్ పొమ్మయ్య, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ...సమ్మె విషయమై ప్రకటన చేశారు. ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సమ్మెలో రైతాంగం, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వంఅవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, వ్యవసాయ విధ్వంసకర చట్టాలను అ.భా.రై-కూసంఘం జిల్లా కమిటీతీవ్రంగాఖండిస్తుందనిఅన్నారు. 29కార్మిక చట్టాలను 4కోడ్ లుగా మార్చి, 3రైతువ్యతిరేక చట్టాలను, అలాగే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా, బిజెపి ప్రభుత్వం పేరు మార్చి బీ.వీ-జి -రాం పథకాన్ని కొనసాగించటం, తద్వారా ఈ పథకాన్ని మొత్తంగా రద్దు చేసే కుట్ర జరుగుతుందన్నారు. తద్వారా గ్రామీణ భారతంలో అర్ధాకలి, ఆకలి చావులు సంభవిస్తాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ దివాలా తీసి తీవ్రమైన సంక్షోభం నెలకొని దేశంలో అస్థిర పరిస్థితులు నెలకొనుతాయన్నారు పూర్తిగా ఆహార భద్రత లేకుండా పో తుందన్నారు. ఇటీవల అమెరికాతో ట్రెడ్ డీల్ చేసుకోవడం వలన అమెరికా నుండి భారత పాడి పరిశ్రమ ఉత్పత్తుల దిగుమతులు, అమెరికన్ మొక్కజొన్న దిగుమతుల వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతూ భారత వ్యవసాయ రంగం కుదేలవుతుందన్నారు. తద్వారా భారత ప్రభుత్వం, మోడీ, అమెరికన్ ట్రంపు పాదాల ముందు మోకరిల్లి, ట్రంపు బెదిరింపులు, ఆదేశాల మేరకు వెనిజులా నుండి చమురు దిగుమతికి అంగీకరిస్తూ.... భారత ప్రజలను తీవ్రంగా మోసం చేస్తూ వచించిందన్నారు.కేంద్రంలోని హిందుత్వ, మనువాద బీజేపీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా దేశంలోనే అత్యంత విలువైన న 42 రకాల ఖనిజ సంపదను, విలువైన అటవీ సంపదను, సహజ వనరులను అప్పగించడం కోసమే ఆపరేషన్ కగార్ పేర నేటికీ నరమేధం కొనసాగిస్తుందన్నారు. ప్రశ్నించిన వారి గొంతు నొక్కుతూ... హక్కుల కోసం ఎదురు తిరిగి అడిగిన వారిని నిర్బంధాలపాలు చేస్తూ, తీవ్రంగా హింసిస్తూ జైలు పాలు చేస్తుందన్నారు. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ... బీజేపీ చేసే కుట్రలను దేశావ్యాప్త సమ్మెతో ఎదుర్కొందామన్నారు.ముఖ్యంగా అసంఘటిత కార్మికుల తోపాటు గ్రామీణ పేదలు జీవనోపాధి కోల్పోయే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. కార్మిక, రైతు హక్కుల కోసం ఫిబ్రవరి 12నాడు దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి నర్సిరెడ్డి, రంగన్న, సుమన్, వెంకటయ్య, కృష్ణతదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతా శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 7, 2026:



మంచిర్యా ల జిల్లాలో ఆహార భద్రత శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారి వాసురామ్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి ఆహార భద్రత శాఖ అధికారులు ఆహార నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలని తెలిపారు. ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వివిధ యాజమాన్యాల కింద కొనసాగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరీక్షించాలని, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థలలో కలిగి ఉన్న ఆహారం కాల పరిమితి, నాణ్యత పరీక్షించాలని, సంబంధిత సంస్థలు కలిగి ఉన్న ధ్రువపత్రాలు పరిశీలించాలని, సరైన పత్రాలు లేని సంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు శుభ్రత ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలని, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం నమూనాలను సేకరించి పరీక్షించాలని తెలిపారు. ఆహార సంస్థలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ లను పరిశీలించి కాలపరిమితి ముగిసిన వాటి వివరాలతో సంబంధిత మున్సిపాలిటీ, జిల్లా పంచాయతీ శాఖ కార్యాలయానికి నివేదిక అందించాలని తెలిపారు. కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యత సంబంధించిన ఫిర్యాదుల కొరకు 7981904028 నంబర్ లో సంప్రదించవచ్చుని, ఆన్ లైన్ లో https://foscos.fssai.gov.in వెబ్ సైట్ లో సంబంధిత వివరాలతో పాటు ఫోటో అప్ లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆహారం నాణ్యత, ట్రేడ్ లైసెన్స్ లపై ఫిర్యాదు చేయాలనుకునే వారు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఫుడ్ సేఫ్టీ విభాగంలో రాతపూర్వకంగా చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారి మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ ప్రభుత్వం సహకారంతోనే తెలంగాణ మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం: మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తరుణ్
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 7,2026



కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్పీయం క్రికెట్ గ్రౌండ్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో విజయ సంకల్ప సభ ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొని ప్రసంగించారు.సభలో ప్రసంగించిన ఆయన, నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వమే మున్సిపాలిటీలకు నిధులు ఇస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రాష్ట్రం చేసిందేమీలేదని తెలిపారు. కేవలం గ్రామాల అభివృద్ధి కాకుండా పట్టణాల అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి సారించి ఖ×ణఖీ, 15వ ఆర్థిక సంఘం మరియు అమృత్ పథకాల కింద కేంద్రం నిధులు కేటాయిస్తుందని తెలిపారు. డ్రైనేజ్ వ్యవస్థ మెరుగు పరచడం కోసం మరియు పారిశుద్ధ్య నిర్వహణ కోసం భారీగా నిధులు కేటాయిస్తుందని తెలిపారు.ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్ మాట్లాడుతూ,తను రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం రూ.60 కోట్ల నిధులు తీసుకువచ్చానని , పలు రైళ్లకు హాల్టింగ్ కల్పించామని, రైల్వే అండర్ బ్రిడ్జీలతో పాటు ఓవర్ బ్రిడ్జీలు కూడా నిర్మిస్తున్నామని తెలిపారు.సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని, కేంద్ర నిధులను సక్రమంగా వినియోగించుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలోనూ, 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోనూ పట్టణ అభివృద్ధి జరగలేదని, పట్టణం మురికివాడ లాగా మారిపోయిందని తెలిపారు. ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కృషి చేయాలని, అలాగే బెల్లంపల్లి నుండి గడ్చిరోలి వరకు జాతీయ రహదారి నిర్మాణం పనులు ప్రారంభించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫెడ్నవిస్ గారికి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే గారు ముఖ్యమంత్రి గారిని శాలువాతో సత్కరించి మెమంటో అందజేశారు.ఈ విజయ సంకల్ప సభకు ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, ప్రదీప్ రావు, మున్సిపల్ ఇంచార్జి భూమన్న, ఎస్టీ మూర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్, మాజీ జడ్పీటీసీ అరిగేలా నాగేశ్వర్ రావు, పీవీ రెడ్డి, సుహాసిని సిద్ధంశెట్టి, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ కుమార్, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ కొండ్ర మనోహర్ గౌడ్, కో కన్వీనర్ కొప్పుల శంకర్, గజానన్ అశోక్, చిలువేరు ప్రవీణ్, అరుణ్ లోయ, ప్రశాంత్, గంగాధర్ సహా అన్ని వార్డుల బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న నలుగురు యువకులపై కేసు నమోదు:

- మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 7



మహబూబాబాద్ పట్టణంలో పెట్రోలింగ్ చేస్తుండగా స్థానిక బీసీ కాలనీ సమీపంలో నలుగురు యువకులు అనుమానాస్పదంగా ఉండి, పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే సిబ్బంది సహకారంతో వారిని పట్టుకుని వారిని విచారించగా వారిపేర్లు 1) జమనగుంట్ల భువనచందర్ తండ్రి పేరు బాబు, నివాసం నందమూరి నగర్ కాలనీ, మహబూబాబాద్, 2) ఐలబోయిన నరేష్, నివాసం ఇందిరా కాలనీ, మహబూబాబాద్, 3) బోడ వంశీ, నివాసం హనుమాన్ టెంపుల్ (బాబాగుట్ట), మహబూబాబాద్, మరియు పారిపోయిన వ్యక్తి 4) బానోతు అరవింద్ పండు జగ్యతండా, బయ్యారం మండలం అని చెప్పి, పారిపోయిన వ్యక్తి బానోత్ అరవింద్ అను అతడు అరకు ప్రాంతాల నుండి గంజాయిని తెచ్చి వారికి అమ్మేవాడని, అతని దగ్గర ఈ యువకులు గంజాయిని కొనుక్కొని తాగడమే కాకుండా ఇతరులకు విక్రయి స్తున్నట్టు ఒప్పుకున్నారు. వారిని చెక్ చేయగా వారి వద్ద నుంచి పొట్లాలుగా కట్టిన సుమారు 1,65,500/- రూ,,ల విలువైన 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, మరియు ఒక సెల్ ఫోన్ సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేసి రిమాండ్ కు పంపినామని మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు

# సమర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించిన ఆటో ని సీజ్ చేసిన రవాణా శాఖ అధికారులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 07,



మహబూబాబాద్ పట్టణంలోని కురవి రోడ్డు మార్గంలో అధిక మంది ప్రయాణికులతో వెళు తున్న ప్యాసింజర్ ఆటో ను రవాణా శాఖ అధికారులు సీజ్ చేశారు, ప్రభుత్వా నిబంధనలను ఉల్లంఘించి సమర్థ్యానికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకుని అతి ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న ఆటోను రవాణా శాఖ అధికారులు గుర్తించి వెంటనే వాహనాన్ని సీజ్ చేసి సంబంధిత వాహనదారుడుపై కేసు నమోదు చేయడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకుజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్, ఎస్పీ సంబంధిత రవాణా శాఖ అధికారులు ప్రయాణికులు, ప్రజల రక్షణ సౌకర్యార్థం ప్రత్యేక రోడ్డు భద్రత మాస ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, హెల్మెట్, సీట్ బెల్ట్ లేని ప్రయాణం సురక్షితం కాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను పాటించాలని తద్వారా అందరికీ శ్రేయస్కారంగా ఉంటుంది అనే అంశంపై విద్యాసంస్థలు బహిరంగ ప్రదేశాలలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో కోహెడబిఆర్ఎస్ నేతలు

జనసముద్రం న్యూస్, కోహెడ, ఫిబ్రవరి 7: (కోహెడ ప్రసాదరావు)



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కోహెడకి చెందిన టిఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో శనివారం పాల్గొన్నారు. మునిసిపల్20వ వార్డు బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మేకల వికాస్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు
కోహెడ మండల్ బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన 20వ వార్డులో గడప గడప తిరుగుతూ, ప్రతి ఒక్క ఓటరు ను స్వయంగా కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. మాజీ ఎంపీపీ తిప్పారం శ్రీకాంత్, కోహెడ మాజీ జడ్పి.టి. సి సభ్యులు పొన్నాల లక్ష్మణ్, కోహెడ మాజీ సర్పంచ్ మంద రాజయ్య, మాజీ కోహెడ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జాగిరి కుమారస్వామి గౌడ్, కోహెడ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తిని తిరుపతి గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాగిరి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు సన్మానం

పినపాక, ఫిబ్రవరి 7,జన సముద్రం న్యూస్.



పినపాక మండలం,బయ్యారం వర్తక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో ఎంపీవోగా పనిచేసినప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ఆయన చురుకైన సహకారం అందించారని, ప్రస్తుతం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడం ఆనందకరమని,అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

అనంతరం ఈ బయ్యారం క్రాస్‌రోడ్ల వద్ద ఉన్న సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా క్రాస్‌రోడ్ ప్రాంతంలో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా పబ్లిక్ టాయిలెట్ల సమస్యను పరిష్కరించాలని, అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి, మోహన్ రావు, లక్ష్మణ్, గీదా సాయి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ,

- మంచిర్యాల జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 7, 2026:



అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్ వెబ్ సైట్ ప్రారంభించడం జరిగిందని, 2026-28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా యాజమాన్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని, అట్టి జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి https://ipr.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.

# జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం.

పినపాక, ఫిబ్రవరి 7,జన సముద్రం న్యూస్.



పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ తెలిపారు. శనివారం పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆయన మాట్లాడుతూ, ప్రాక్టికల్ పరీక్షలు రెండు స్పెల్స్‌లో నిర్వహిస్తున్నామని చెప్పారు. వారం నుండి ప్రారంభమైన పరీక్షలు ఈనెల 11వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షలకు కేజీబీవీ కళాశాల విద్యార్థులు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు.
పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతున్నాయని, విద్యార్థులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

# విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 7, 2026:





సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల షెడ్యూల్డ్ కులాల సమీకృత బాలికల వసతి గృహంలో అస్వస్థతకు గురై మండల కేంద్రంలోని ప్రభుత్వ కెమికల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించారు. అనంతరం వసతి గృహ భవనాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి సందర్శించి వసతి గృహ వార్డులు, వంటశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. శుక్రవారం రాత్రి భోజనం అనంతరం 16 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురి కావడంతో తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించడం జరిగిందని, వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థినులు పూర్తిగా కోలుకున్నారని, శనివారం సాయంత్రం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేస్తారని తెలిపారు. ఈ చర్య పై వసతి గృహ సంక్షేమ అధికారి సుజాత కు షోకాజ్ నోటీస్ జారీ చేయడం జరిగిందని, వివరణ అనంతరం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భాగవోత్తమల సేవతో భగవంతుని పొందవచ్చు

**--ప్రవచకులు బ్రహ్మశ్రీ పాలెపు భారత శర్మ**

జన సముద్రం న్యూస్, కోహెడ, ఫిబ్రవరి 7: ( కోహెడ ప్రసాదరావు)





భాగవోత్తముల సేవతోను, అపారమైన భక్తితో భగవంతుని కొలిస్తే భగవత్ దర్శనం పొందవచ్చునని ప్రముఖ పురాణ ప్రవచకులు బ్రహ్మశ్రీ పాలెపు భరత్ శర్మ అన్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ క్షేత్రమైన శుక్రాతల్ (శుకస్థల్) లో జరుగుతున్న భాగవత సప్తాహ కార్యక్రమంలో భాగంగా శనివారం రెండవ రోజున భాగవత సప్తాహాన్ని కొనసాగించారు. భాగవతోత్తముల సేవ, వారిసాంగత్యం, అపారమైన భక్తితో భగవంతుని చేరి, తద్వారా మోక్షం పొందవచ్చునని భాగవత సప్తహ ప్రవచకులు బ్రహ్మశ్రీ పాలేపు భరత శర్మ అన్నారు. హైదరాబాదుకు చెందిన ముత్యం ఓం ప్రకాష్ గుప్త- పద్మా దంపతులు నిర్వహిస్తున్న భాగవత సప్తాహం రెండవ రోజున భక్తిరసంతో పలు భాగవత్తోత్తమల కథలను ప్రవచకులు ఉదాహరణలతో యుక్తంగా చెప్పారు. బాల్య దశలోనే ధృవుడు భగవంతునిపై దృష్టి సారించి తపమాచరించి తన అపారమైన భక్తితో భగవంతుడు ఉండే శుంశమాన చక్రములో చేరడం ఇందుకు ఉదాహరణగా కథా గానం చేశారు. భగవంతుడైన శ్రీకృష్ణ భగవానుడు విధురుడిని అక్కున చేర్చుకున్న తీరు, వంటి భాగవతో త్తముల కథలను భక్తి సారముతో ప్రవచకులు పాలేపు భరత శర్మ సోదాహరణముగా వివరించడం భక్తులను తన్మయత్వములో ముంచింది. మంథని పట్టణానికి చెందిన గట్టు గీత ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంతంలోని హైదరాబాద్, వేములవాడ, మంథని, కరీంనగర్, సిద్దిపేట తదితర ప్రాంతాల నుండి తరలివచ్చిన సుమారు 150 మంది భక్తులు భాగవత సప్తాహములో పాల్గొని తరించారు. ఈ ప్రాంతంలోని అతి ప్రాచీనమైన 5000 సంవత్సరాల క్రితం నాటి వట వృక్షాన్ని దర్శించారు. ఈ చెట్టుక్రింద శుక మహర్షి పరీక్షిత్ మహారాజుకు భాగవత సప్తాహాన్ని 7 రోజులలో బోధించి మోక్షాన్ని కల్పించాడు అన్నది పురాణ గాథ. ఈ భాగవత సప్తహాన్ని ప్రవచకులు బ్రహ్మశ్రీ పాలెపు భరత శర్మ చక్కటి సోదాహరణలతో వివరించి శ్రోతలను ఆకట్టుకున్నారు. అనంతరం మంగళహారతి, మంత్రపుష్పం నిర్వహించారు. అలాగే భక్తులు ఆలపించిన భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి..

**●పలు వార్డుల్లో సందర్శించి త్రాగునీటి సమస్యలను తెలుసుకున్న అధికారులు..**

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 7.





వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎండాకాలంలో ప్రతి ఒక్కరు త్రాగునీటిని పొదుపుగా వాడుకోవాలని చిగురుమామిడి ఎంపీడీవో విజయకుమార్ తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో గ్రామ ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో మంచినీటి సరఫరా వ్యవస్థపై గ్రామంలోని పలు వార్డులో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకున్నారు.గ్రామంలో ఉన్న బోరు బావులు,వాటర్ ట్యాంకులు, మోటార్లు, పైప్‌లైన్లు, గేట్ వాల్వులు మొదలైన వాటి పనితీరును పరిశీలించి,ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించారు. పనిచేయని మోటార్లకు వెంటనే మరమ్మతులు చేయాలని, లీకేజీలు ఉన్న పైప్‌లైన్లను సరిచేయాలని, గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ పూర్తి స్థాయిలో లేనందున కొన్ని ఇండ్లకు నీటి సరఫరా కావడం లేదు కావున ఇలా నీటి సరఫరా జరగని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోజువారీ మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా తగు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో నీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.గ్రామపంచాయతీ,ఎంపీడీఓ కార్యాలయం, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో మంచినీటి సమస్యకు పరిష్కారం చూపే దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు కూడా నీటిని వృథా చేయకుండా బాధ్యతగా వినియోగించుకోవాలని కోరారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా మంచినీటి సరఫరాను ప్రధాన అంశంగా తీసుకొని, అన్ని విభాగాలు కలిసి పనిచేస్తూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జ్ఞానేశ్వరి,పంచాయతీ కార్యదర్శి గొల్లెన సంపత్ కుమార్,ఉపసర్పంచ్ మేడబోయిన రాజు,వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, పెసరి రాజాకృష్ణ, శ్రీమూర్తి శ్రీనివాస్, గీరబోయిన రవీందర్, ఎనగందుల రాజేశ్వరి, మంథని ప్రియాంక,నాంపల్లి శిరీష, పేసరి ప్రమీల గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మంచిర్యాల నియోజకవర్గ స్థాయి సి ఎం కప్ ఆటల పోటీలు,





**●మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 7, 2026:

సి ఎం కప్ – 2025 లో భాగంగా మంచిర్యాల నియోజకవర్గస్థాయి ఆటల పోటీలు అటహాసంగా నిర్వహించడం జరిగిందని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మంచిర్యాల, జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి గుర్రాల హనుమంతరెడ్డి, అధికారులు, క్రీడాకారులతో కలిసి పోటీల నిర్వహణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజస్వ మండల అధికారి గూడూరి శ్రీనివాసరావు, మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సి ఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామీణ, మండల స్థాయి పోటీలను పూర్తిచేసుకుని నియోజకవర్గస్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 13వ తేదీన జరగనున్న జిల్లాస్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు మంచిర్యాల నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి దాదాపు 800 మంది క్రీడాకారులు హాజరయ్యారని, వాలీబాల్, కబడ్డీ , ఖో ఖో, ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, యోస్త్రు, ఇతర క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మండల విద్యాధికారి మాళవిదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రమేశ్, దండేపల్లి మండల విద్యాధికారి మంత్రి రాజు, మంచిర్యాల జిల్లా ఎస్జిఎఫ్ సెక్రెటరీ ఎండి. యాకూబ్, ఖేలో ఇండియా బాక్సింగ్ రాజేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మైలారం శ్రీనివాస్, వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం నాయకులు రేణి రాజయ్య, కె. రామ్మోహన్ రావు, సూర సుదర్శన్, సిరంగి గోపాల్, బెల్లం శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఆర్. శ్రీనివాస్ రెడ్డి, విఠల్, సంతోష్, విజయ్ నందం శ్రీనివాస్, కె.జ్యోతి, సాగర్, రోజి వరకుమారి, ఏ.వరలక్ష్మి, గుమాస వరలక్ష్మి, సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఈ డి లైట్ల వాహనాల పై నియంత్రణ చర్యలు చేపట్టాలి : కర్నే బాబురావు.

మణుగూరు, ఫిబ్రవరి 7,జన సముద్రం న్యూస్.



మణుగూరు – ఏటూరునాగారం ప్రధాన రహదారిపై రాత్రి సమయంలో వాహనాల నుంచి వస్తున్న ఎల్ ఈ డి హెడ్‌లైట్ల తీవ్ర కాంతితో రోడ్డు ప్రమాదాల ముప్పు పెరుగుతోందని సామాజిక సేవకులు కర్నె. బాబురావు ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్ఈడీ లైట్లున్న వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారని, లైట్లపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ మేరకు ఆయన భద్రాచలం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. రాజశేఖర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ,
ఇటీవల కాలంలో అనుమతి లేకుండా అధిక తీవ్రత గల ఎల్ ఈ డి హెడ్‌లైట్లను బొగ్గు లారీలకు, బస్ లకు, ద్విచక్ర వాహనాలకు, అమర్చడం విపరీతంగా పెరిగిపోయిందని తెలిపారు. కొన్ని వాహనాల్లో అమర్చిన ఫోకస్ ఎల్ ఈ డి లైట్లు ఎదురుగా వచ్చే వాహనదారుల కళ్లకు కొన్ని సెకన్ల పాటు ఏమీకనిపించకుండా చేసి, ప్రమాదాలకుదారితీస్తున్నాయని పేర్కొన్నారు. వాహనాల తయారీ సమయంలో అమర్చిన లైట్లు కాకుండా, ఎల్ ఈడీ లైట్లను వాడటంతో ప్రమాదాల తీవ్రత పెరుగుతుందన్నారు. గతంలో హెడ్‌లైట్ల కాంతి అధికంగా ఉండకుండా సగం వరకు బ్లాక్ పెయింట్ లేదా బ్లాక్ స్టిక్కర్ తప్పనిసరిగా అమలు చేసిన నిబంధనలు ఉండేవని, ప్రస్తుతం అవి సడలిపోవడం వల్లే ఈ సమస్య తీవ్రమైందని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ఆర్టీఏ అధికారులు ఎల్ ఈ డి హెడ్‌లైట్ మార్పులు చేసిన వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని వాహనాలపై ఫైన్, నోటీసులు జారీ చేయాలని కోరారు. అలాగే ప్రధాన రహదారిపై రాత్రి ప్రమాదాలు నివారించేందుకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని సూచించారు. మరోవైపు డ్రైవర్ల లో అవగాహన పెంచేందుకు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇది ప్రజల భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశమని, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# 13వ వార్డులో కారు గుర్తుకి బ్రహ్మరథం పడుతున్న ఓటర్లు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 7

మహబూబాబాద్ మున్సిపాలిటీ 13 వ వార్డు కౌన్సిలర్గా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రేపాకుల రమేష్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రేపాకుల రమేష్ ఈ సందర్భంగా13 వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.రేపాకుల రమేష్ ఓటు వేసి గెలిపిస్తే 13 వార్డులోని సమస్యలు పార్టీలకతీతంగా అభివృద్ధి కోసం పాటుపడతానని మీ మీ తమ్మునిగా ఆశీర్వదించి నాకు ఓటు వేసి గెలిపించాలి. వార్డులో ఉన్న సమస్యలు సైడ్ కాలవలు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు,మోడల్ స్ట్రీట్ గా మారుస్తానని మనస్ఫూర్తిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను. ఈ కార్యక్రమంలో మాలోత్ శివరాం భూక్య జగదీష్ పాడవుల శీను బోనాల నరేష్ చిన్నబోయిన మధు బానోత్ రాజేష్ బానోత్ ఉపేందర్ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యర్థులకు దడ పుట్టిస్తున్న మాచర్ల





**●20 వార్డులో జోరుగా ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి మాచర్ల వనమా**

హుజురాబాద్ ఫిబ్రవరి 07 (జనసముద్రం)

మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ రాకపోవడంతో స్వతంత్రులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశించి బంగపడి స్వతంత్ర అభ్యర్థిగా మాచర్ల వనమాల (ఇండిపెండెంటూ) అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. మాచర్ల వనమాల కుమారుడు మాచర్ల నరేష్ కాంగ్రెస్ పార్టీ అభిమానిగా ఎదిగి ప్రజల మెప్పు పొందారు. వారు ఆశించిన కాంగ్రెస్ పార్టీ టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. వారి గుర్తు ఏసీ గుర్తు రాగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎలాగైనా గెలిచి చూపించాలని పట్టుదలతో ప్రచారంలో పాల్గొంటున్నారు.మాచర్ల నరేష్ మాట్లాడుతూ కష్టపడే వారికి టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ తనను మోసం చేసిందని తన ఆవేదన తెలిపాడు. 20 వార్డులో ప్రచారంలో భాగంగా వార్డు ప్రజలు తనను గెలిపిస్తారని నమ్మకాన్ని వెలిబుచ్చాడు.

# ఇంటింటికి గడప గడపకి ప్రచారంలోదూసుకుపోతున్న గోల్డ్ రింగ్ అభ్యర్థి చింతకాయల రాము

**●అఖండ మెజార్టీతో గెలిపించి 20వ వార్డు అభివృద్ధిని కాపాడుకుందాం మీ అమూల్యమైన ఓటును గోల్డ్ రింగ్ గుర్తుకి ఓటు వేసి చింతకాయల రాముని గెలిపించగలరని ప్రార్థన**

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 8 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్



ఎన్నికల ప్రచార పత్రిక ప్రకటన

స్వతంత్ర అభ్యర్థి చింతకాయల రాము గారు, రింగ్ గుర్తుతో వార్డు అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని, పారదర్శకంగా సేవ చేయడం, ప్రతి ఇంటి అభివృద్ధి కోసం కృషి చేయడం మా ప్రధాన ఉద్దేశ్యం.ఇప్పటి వరకు ప్రజలతో కలిసి చేసిన సేవలను కొనసాగిస్తూ, రాబోయే రోజుల్లో మరింత బాధ్యతతో పనిచేస్తాను. నీటి, రహదారులు, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాను.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలతో కలిసి సుమారు 100 మందికి పైగా పాల్గొన్నారు. ప్రజలు అభ్యర్థి చింతకాయల రాము గారికి తమ పూర్తి మద్దతు తెలియజేసి, వార్డు అభివృద్ధికి కలిసి పనిచేద్దామని హామీ ఇచ్చారు.అందువల్ల, రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును రింగ్ గుర్తుపై వేసి స్వతంత్ర అభ్యర్థి చింతకాయల రాము గారిని గెలిపించండి. మన వార్డు అభివృద్ధి కోసం మీ మద్దతు ఎంతో అవసరం.



# ‘క్రిష్ 4’కి అంగీకారం?

తన దగ్గరికి వచ్చిన ప్రతి అవకాశానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోయినా.. ఉన్నట్టుండి అదిరిపోయే కథతో తెరపై మెరిసిపోతుంటుంది అందాల తార ప్రియాంక చోప్రా. త్వరలో మహేశ్‌బాబుతో కలిసి ‘వారణాసి’ చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించడానికి ముస్తాబవుతోందీమె. కొన్ని రోజులుగా ప్రియాంక ‘క్రిష్ 4’లో భాగం కాబోతున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు దీని గురించి మరో ఆసక్తికర విషయం నెట్టింట్లో చక్కర్లు కొడుతుంది. తాజాగా ఆమె ‘క్రిష్ 4’లో నటించడానికి అంగీకారం చెప్పిందని, మళ్లీ హిందీ చిత్రపరిశ్రమలోకి రావడానికి ప్రియాంక చాలా ఉత్సాహంగా ఉందని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యాక్షన్ హీరో హృతిక్ రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్న తొలి చిత్రమిది. అంతరిక్ష నేపథ్యం, టైమ్ ట్రావెల్ కథగా ఈ సినిమా ఉండనుందని, త్వరలో చిత్రీకరణను మొదలెట్టనున్నారని సమాచారం. మరి మానవాతీత శక్తులు కలిగిన క్రిష్‌తో ప్రియాంక విన్యాసాలు చేస్తుందో లేదో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకూ వేచి చూడాల్సిందే.

# రూ.120 కోట్లతో తెలుగులోకి ‘టాక్సిక్’

‘కేజీఎఫ్’ విజయాల తర్వాత కథానాయకుడు యశ్ నుంచి రానున్న కొత్త చిత్రం ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్’. గీతూ మోహన్ దాస్



యశ్

తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర తెలుగు థియేట్రికల్ హక్కుల్ని నిర్మాత దిల్‌రాజు రూ.120కోట్లకు సొంతం చేసుకున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “కేజీఎఫ్’ సినిమాల తర్వాత యశ్ మార్కెట్ చాలా పెరిగింది. నాలుగేళ్ల తర్వాత ఆయన నుంచి రానున్న ఈ ‘టాక్సిక్’ కోసం ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడిలాంటి సినిమాని మా ఎస్వీసీ బ్యానర్ ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో విడుదల చేయనుండటం చాలా ఆనందంగా ఉంది” అన్నారు. ఇదొక పీరియాడిక్ యాక్షన్ డ్రామా సినిమా. కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో అనువాదమవుతోంది. ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతమందిస్తుండగా.. రాజీవ్ రవి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

## ఒకే పాత్ర.. ముంబయి నేపథ్యం



కథానాయకుడు బాలకృష్ణ.. దర్శకుడు గోపీచంద్ మలినేని కలయికలో ఓ సినిమా పట్టాలెక్కనుంది. ‘వీరసింహారెడ్డి’ విజయం తర్వాత ఈ ఇద్దరి కాంబోలో రూపొందనున్న కొత్త చిత్రమిది. వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. దీని కోసం తొలుత చారిత్రక కథను అనుకున్నప్పటికీ బడ్జెట్ పరిమితుల వల్ల దాన్ని పూర్తిగా పక్కకు పెట్టి సరికొత్త కథను సిద్ధం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇది ముంబయి నేపథ్యంలో సాగే స్టైలిష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని సమాచారం. బాలయ్య గత చిత్రాల్లా కాకుండా ఆయన దీంట్లో ఒకే పాత్రలో కనిపించనున్నారని తెలిసింది. ఈ చిత్రం మార్చి తొలి వారం నుంచి చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.

# అగ్ర హీరోలు కలిసి..

## అంచనాలు పెంచుతూ.. క్రేజీ సినిమాలివే!

అగ్ర హీరోలు కలిసి నటిస్తే ప్రేక్షకులకు పండగే. ఓ నటుడి సినిమాలో మరో కథానాయకుడు కొన్ని నిమిషాల పాటు కనిపించినా ఆనందమే. అలా చిరంజీవి- వెంకటేశ్‌లు ఇటీవల ‘మన శంకరవర ప్రసాద్ గారు’తో సందడి చేసిన సంగతి తెలిసిందే. మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు ఇద్దరు హీరోలతో సిద్ధమవుతూ అభిమానుల్లో అంచనాలు పెంచుతున్నాయి. కొన్ని చర్చల దశలో ఉన్నాయి. అవేంటో చూసేద్దాం..



**ధనుష్- మమ్ముట్టి**

కోలీవుడ్ హీరో ధనుష్ ప్రధాన పాత్రలో ‘అమరన్’ ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి ఓ సినిమా తెరకెక్కిస్తున్నారు. ‘#D55’ వర్కింగ్ టైటిల్. ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రంలో సాయి పల్లవి, శ్రీలీల హీరోయిన్లు. మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.

**మమ్ముట్టి- మోహన్‌లాల్**



మలయాళ చిత్ర పరిశ్రమకు రెండు కళ్లలాంటి మమ్ముట్టి- మోహన్‌లాల్ మరోసారి కలిసి నటించారు. దేశభక్తి నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ‘పేట్రియాట్’ (గ్ఫ్‌తీఱశీ)లో వీరిద్దరినీ చూడొచ్చు. మహేశ్ నారాయణన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలుగులోనూ ఏప్రిల్ 23న విడుదల కానుంది.

**రజనీకాంత్‌తో వీళ్లు..**

రజనీకాంత్ హిట్ మూవీ ‘జైలర్’లో మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్ తదితరులు అతిథి పాత్రలతో అలరించారు. దానికి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న ‘జైలర్ 2’ లో వీరితోపాటు



విజయ్ సేతుపతి కూడా నటిస్తుండటం విశేషం. ఈ సినిమాలో బాలీవుడ్ హీరో షారుక్‌ఖాన్ కూడా అతిథి పాత్రలో నటిస్తున్నారని సమాచారం. హీరోకి ప్రాణ స్నేహితుడిగా ఆయన కనిపిస్తారంటూ రూమర్స్ వచ్చాయి.

**రజనీ- కమల్**



కెరీర్ ప్రారంభంలో కలిసి నటించిన రజనీకాంత్ - కమల్‌హాసన్ .. నాలుగు దశాబ్దాల తర్వాత మళ్లీ ఒకే సినిమాలో కనిపించనున్నారు. ఈ మల్టీస్టారర్‌కు ‘జైలర్’ ఫేమ్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహించనున్నారని టాక్. ఇంకా చర్చలు జరుగుతున్నాయని, అవి కొలిక్కి రాగానే నిర్మాతలే ప్రకటిస్తారని ఓ ఇంటర్వ్యూలో రజనీకాంత్ కుమార్తె సౌందర్య తెలిపారు.

**చిరు- మోహన్‌లాల్!**



‘వాల్తేరు వీరయ్య’ తర్వాత చిరంజీవి - దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో మరో సినిమా ఖరారైంది. పూర్తిస్థాయి యాక్షన్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలోని మరో కీలక పాత్ర కోసం మోహన్‌లాల్ ను అనుకుంటున్నారని సమాచారం. ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది.

# దిల్లీ ప్రేమ కథలో?



అదితీరావ్ హైదరీ.. దిల్లీ అబ్బాయితో ప్రేమలో పడిందా? తన ప్రియుణ్ని త్వరలో పరిచయం చేయనుందా? అదితి ప్రేమలో పడడం ఏంటనే కదా మీ అనుమానం? ఇదంతా తన రాబోయే ప్రాజెక్టు గురించే. కొంకణా సేన్ శర్మ దర్శకత్వంలో రూపొందుతోన్న ఓ సిరీస్‌లో అదితి ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే చిత్రీకరణకు సంబంధించిన సన్నాహాలు కూడా ప్రారంభమైనట్లు తెలుస్తోంది. “దిల్లీలో జరిగే ఓ రొమాంటిక్ కామెడీ డ్రామాగా దీన్ని జయదీప్ సర్కార్‌తో కలిసి కొంకణా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో నటుడు బరున్ సోబ్తి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆధునిక కథగా రూపొందుతున్న ఈ సిరీస్‌లో ప్రతి పాత్ర సరికొత్తగా ఉండనుంద”ని అదితి సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి నిజంగానే అదితి దిల్లీ అబ్బాయితో ప్రేమలో మునిగితేలబోతుందా అనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకూ వేచి చూడాల్సిందే.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,ఫిబ్రవరి,08,2026

## కొయ్యలగూడెం మండల విద్యాశాఖాధికారి జె.సురేష్ బాబు విద్యాంజలి 2.౦ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 07,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం,కొయ్యలగూడెం విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యాంజలి 2.౦ శిక్షణా కార్యక్రమం ఈరోజు శనివారం బాలికోన్నత పాఠశాల, పరింపూడి నందు నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి జె.సురేష్ బాబు తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి-2 సిహెచ్. వెంకటేశ్వరరావు గారు కోర్స్ డైరెక్టర్‌గా వ్యవహరించి శిక్షణా కార్యక్రమం లక్ష్యాలు, ప్రాముఖ్యత, పాఠశాలల్లో అమలు విధానం గురించి విపులంగా వివరించారు.

ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్‌లుగా కే. రవికుమార్, ప్రధానోపాధ్యాయులు, బయ్యనగూడెం, రాయపూడి వెంకటరమణ, మెయిన్, కొయ్యలగూడెం, కే. వరప్రసాద్, అవ వార్డు కొయ్యలగూడెం లు పాల్గొని విద్యాంజలి కార్యక్రమం మౌళికవసతులు కల్పనకు ఇది ఒక ప్రధాన వేదిక అని ఈ పోర్టల్ ను ఉపయోగించుకొని పాఠశాలకు కావలిసిన వసతులను పొందవచ్చునని తెలుపుతూ విద్యార్థులలో విలువల వికాసం, సమాజ భాగస్వామ్యం, పాఠశాల అభివృద్ధి వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే స్వచ్ఛంద సేవకుల పాత్ర, పాఠశాలలతో సమన్వయం, విద్యా నాణ్యత పెంపు వంటి విషయాలను ఉదాహరణలతో వివరించారు, ఈ కార్యక్రమంలో సీఆర్పీలు సిహెచ్ వెంకటరమణ, ఎన్. లక్ష్మి, కె.ధనలక్ష్మి , ప్రాథమిక, ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు, సంబంధిత సిబ్బంది పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు, శిక్షణ అనంతరం పాల్గొన్నవారు విద్యాంజలి కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## రెడ్డి గణపవరం ఆలయ ట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు ప్రతిపాదన పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 07,**

పోలవరం నియోజకవర్గంలోని బుట్టాయగూడెం మండలం రెడ్డి గణపవరం గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానానికి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు ప్రభుత్వం వద్ద ప్రతిపాదించారు, ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు అధికారికంగా లేఖ పంపించారు, ఆలయ అభివృద్ధి, నిర్వహణ మరింత సక్రమంగా జరిగేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులతో ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని లేఖలో పేర్కొన్నారు, ప్రతిపాదిత ట్రస్ట్ బోర్డు సభ్యులుగా మొత్తం 39 మంది పేర్ల జాబితాను లేఖకు జతచేశారు, ఈ జాబితాలో రైతులు, వ్యాపారులు, సామాజిక కార్యకర్తలు, విద్యావంతులు, వివిధ కులాలువర్గాలకు చెందిన ప్రతినిధులు ఉన్నట్లు సమాచారం, అలాగే, ఆలయ పరిరక్షణ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆధ్యాత్మిక కార్యక్రమాల అభివృద్ధి లక్ష్యంగా ఈ ట్రస్ట్ బోర్డు కీలకంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు, ప్రతిపాదనను పరిశీలించి త్వరితగతిన ఉత్తర్వులు జారీ చేయాలని దేవాదాయ శాఖను ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో కొమరం బాలరాజు, కణితి రాంబాబు, వామిశెట్టి వెంకటేశ్వరరావు, పసుమర్తి భీమేశ్వరరావు, గురజాల వెంకటేశ్వరరావు, గన్నిన సూర్యచంద్రరావు, యాంద్ర రమేష్, అందుగుల ఫ్రాన్సిస్, కొమరం శ్రీరాములు గద్దె కృష్ణ విజయ్, మిగిలిన వారు ఉన్నారు, ఈ ప్రతిపాదనపై స్థానిక భక్తులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆలయ అభివృద్ధికి ఇది ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

## "ప్రభుత్వ పాఠశాలలు బలోపేత లక్ష్యం విద్యాంజలి కార్యక్రమం ఎంఈఓ 2 రామకృష్ణ.,"



**పెంటపాడు (జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయటానికే ప్రభుత్వం విద్యాంజలి కార్యక్రమం ప్రవేశపెట్టిందని పెంటపాడు ఎం ఈ ఓ 2 టి.వి రామకృష్ణ పేర్కొన్నారు. పెంటపాడు పోస్ట్ బేసిక్ ఉన్నత పాఠశాలలో శనివారం మండలంలోని ప్రాధమిక ప్రాధమికొన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా జరిగిన శిక్షణ కార్యక్రమం లో ఎం.ఈ.ఓ రామకృష్ణ మాట్లాడుతూ సమాజాన్ని పాఠశాలను సమన్వయశీ చేయటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. విద్యాంజలి యాప్ లో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజం లోని వ్యక్తులు వాలంటీర్లు గా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. విద్యాంజలి కార్యక్రమం ద్వారా ఆశక్తి కలిగిన వాలంటీర్లు అవసరం కల్గిన పాఠశాలలో వారి ఆసక్తి మేరకు విద్యా బోధన చేయవచ్చని వివరించారు. పాఠశాలలో అవసరమైన కనీసం సౌకర్యంలు దాతలు ఏర్పాటు చేయవచ్చాన్నారు. విద్యాంజలి లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే దేశ విదేశాలలో వున్న పాఠశాల పూర్వ విద్యార్థులు వారి పాఠశాలలో అవసరమైన ఉపకారణాలు అందించటం తోపాటు పాఠశాల అభివృద్ధి కి తన వంతు సహాయ సహకారం చేయవచ్చునని తెలిపారు.ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులు సంఖ్య పెంచటానికి ఇప్పటికే ప్రణాళిక తో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పోస్ట్ బేసిక్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు k. రాజేష్ రిసోర్స్ పర్సన్స్ గా సిరిమామిళ్ల పెద్దిరాజు, మురళి కృష్ణ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సి.ఆర్ పి లు చిట్టమ్మ, రాజు, వాసు, బాలు, సాయి, అలగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్యానికి ప్రాధాన్యం.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 07,**

ఏలూరు జిల్లాలోని విద్య, వైద్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి కోసం ఎంపీ నిధులతో కొనుగోలు చేసిన నూతన అంబులెన్స్ ను శనివారం అందుబాటులోకి తీసుకు వచ్చారు. జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా కొత్త అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. అనంతరం శివగోపాల్ లూనాని ఆడిటోరియంలో ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య , ఎమ్మెల్యే చింతమనేని. ప్రభాకర్ , ఏలూరు జిల్లా కలెక్టర్ తో కలిసి ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని, అందులో భాగంగా ఇప్పటికే ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి కోటి రూపాయలతో ఆధునిక పరికరాలను అందజేశామని అన్నారు. తాజాగా 30 లక్షలు ఎంపీ లాడ్స్ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రికి కొత్త అంబులెన్స్ సమకూర్చటం జరిగిందన్నారు. ఆక్సిజన్ సౌకర్యంతో సహా అంబులెన్స్ లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు వెచ్చించి కావలసిన వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజకీయాలకంటే అభివృద్ధికి, విద్యకు, వైద్య సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఏలూరు పార్లమెంట్ పరిధిలో 7 ప్రభుత్వ కాలేజీలు, నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ లాబ్స్ ఏర్పాటు కార్యక్రమం ప్రారంభించామని ప్రకటించారు.

## శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ళ (జాతర)మహోత్సవ లగ్నపత్రిక ఆవిష్కరణ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, ఫిబ్రవరి 7;**

స్వస్తశ్రీ విశ్వవాసు నామ సంవత్సర ఉత్తరాయాణం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, కృష్ణపక్షం ది. 08-03-2026 పంచమి ఆదివారం నాడు శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవం జరుపుటకు యాగంటి వంశస్తులు, ఆలయ అసిస్టెంట్ కమీషనర్, ఈవో ఆదిశేషనాయుడు పెద్దల సమక్షంలో సుముహూర్తం నిర్ణయించారు.

## "పెండింగులో ఉన్న క్లెయిమ్ లకు నిధులు విడుదల చేయాలి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి"

**తాడేపల్లిగూడెం (జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో పథకాల అమలుపై ఫిబ్రవరి 5వ తారీఖున ముఖ్యమంత్రి సమీక్ష ఆహ్వానించదగ్గ పరిణామం అని, కానీ ఈ సమీక్షలో కార్మికులకు పెండింగ్ క్లెయిమ్స్ నిధుల విడుదల చర్చల గురించి చర్చ లేకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తుందని జిల్లా అధ్యక్షులు బొల్లాడ నాగరాజు,ప్రధానకార్యదర్శిపోలిరాతి ఆదినారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి మైలవరపు శ్రీరాంబాబు, కోశాధికారి ఏడిద వాసు పశ్చిమగోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.



కార్మికులు దరఖాస్తు చేసిన, సంక్షేమ బోర్డులో నమోదైన క్లెయిమ్‌లు, పెండింగ్‌లో ఉండటం వల్ల కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సంఘం పేర్కొంది.

నిర్మాణ కార్మికుల పని ప్రదేశంలో జరిగే ప్రమాదాల వలన గాయపడిన, మరణించిన కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం, సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేశారు.

ప్రమాద బీమా, మరణ పరిహారం, పని ప్రదేశంలో ప్రమాదం జరిగిన సమయంలో, కార్మికుడు పనిలోకి వెళ్లలేని కాలానికి ఇచ్చే కనీస భృతి, వంటి ముఖ్యమైన పథకాలు ప్రస్థానంలో లేకపోవడంతో కార్మికుల్లో ఆందోళన ఏర్పడిందని పథకాల కింద అర్జీ పెట్టుకున్న కార్మికులు ఎన్నో ఏళ్లగా ఆశగా కూటమి ప్రభుత్వం మీద ఎంతో నమ్మకంతోఇప్పటికీఎదురుచూస్తున్నారు అని పేర్కొన్నారు.

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఏపీ డిప్యూటీ చైర్‌పర్సన్‌గా డాక్టర్ షేక్ మహబూబ్ వలి

**మార్కాపురం ఫిబ్రవరి 7 (జనసముద్రం న్యూస్)**

ఉమ్మడి జిల్లా మైనార్టీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ చైర్‌పర్సన్‌గా (లైఫ్‌టైమ్ పదవి) నియమించింది. ఈ మేరకు ఆయనఅధికారిక నియామక పత్రాన్ని స్వీకరించారు. సమాజ సేవ, మానవ హక్కుల పరిరక్షణ, పేదల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న నిరంతర సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం ఆయన వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ భారతదేశ ఉపాధ్యక్షుడిగా సేవలందిస్తూ, పలు జాతీయ స్థాయి సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ



కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి, బాధితులకు న్యాయం అందేలా కృషి చేస్తానని డాక్టర్




షేక్ మహబూబ్ వలి తెలిపారు. ఈ నియామకంపై పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## హిందూ సంస్కృతికి నిలయాలు గ్రామాల ఉత్సవాలు..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి



**జనసముద్రంన్యూస్, రెంటచింతల మండలం, ఫిబ్రవరి 7 :**

హిందూ సంస్కృతికి నిలయాలు మన గ్రామాలలో నిర్వహించే ఉత్సవాలని మాచర్ల నియోజకవర్గం శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి



తెలిపారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండల పరిధిలోని మిట్టగుడిపాడు గ్రామంలో శ్రీ గంగా భ్రమరాంబ సమేత నాగేశ్వరస్వామి, శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం సందర్భంగా శుక్రవారం పొద్దుపోయే వరకు నిర్వహించిన తిరునాళ్ళ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కూటమి పార్టీల నాయకులు ఆయనకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువుదీరిన స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

అనంతరం గ్రామంలో వివిధ రకాల విద్యుత్ దీపాలతో అలంకరించిన ప్రభలను ఆయన సందర్శించి, ప్రసంగించారు. ప్రజలందరూ ఐక్యతగా కులాలకు, మతాలకు అతీతంగా నిర్వహించే గ్రామోత్సవాల్లో స్నేహభావ వాతావరణం నెలకొంటుందన్నారు.

ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల సహాయం మరువలేనిది

## దాతల సహాయంతో పేదల ఆకలి తీరుస్తున్న శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఫిబ్రవరి 7;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద దాతల సహాయంతో శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో... శుక్రవారం దాతలుగా కీర్తిశేషులు సూరే ఆంజనేయులు జ్ఞాపకార్థం, వూటుకూరి చిన్న గురువులు ధర్మపత్ని అనసూర్యమ్మ జ్ఞాపకార్థం, కీర్తిశేషులు కొత్త రామ సుబ్బారావు జ్ఞాపకార్థం, కీర్తిశేషులు గుండా వెంకయ్య ధర్మపత్ని సరస్వతి జ్ఞాపకార్థం అన్న ప్రసాద భోజనాలకు సహకరించిన వారు సూరే ప్రసాద్, ఒప్పిచర్ల వాస్తవ్యులు వూటుకూరి ఈశ్వర్, కొత్త సురేష్, గుండా వెంకట నరసింహారావు దాతలు, వారి కుటుంబ సభ్యులు సహకరించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, వూటుకూరి వెంకాయమ్మ, పల్లా పద్మ, చింతల శారద, వల్లంబొట్ల ప్రమీల దేవి, కరాలపాటి లీలావతి తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గాలివీడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్

**- రికార్డుల నిర్వహణపై ఆరా.. సిబ్బందికి దిశానిర్దేశం..**
**- సరిహద్దు గ్రామాల్లో డ్రోన్లతో నిఘా ఉంచాలని ఆదేశం..**

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 7:**

జిల్లా ఎస్పీ శనివారం గాలివీడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పనితీరును, శాంతిభద్రతల పరిస్థితులను ఆయన నిశితంగా పరిశీలించారు. అధికారులకు మరియు సిబ్బందికి విధి నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు.

**రికార్డులు, ప్రాపర్టీ భద్రతపై తనిఖీ:**

స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించిన ఎస్పీ, ముఖ్యంగా కేస్ డైరీ (సీడీ) ఫైళ్ల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, ఇతర విలువైన వస్తువులను స్టేషన్ ఆవరణలో అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు.



స్వాధీనం చేసుకున్న సొత్తు విషయంలో ఎటువంటి అలసత్వంవహించకూడదని,రికార్డులకుఅనుగుణంగా వాటిని పక్కాగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

**సరిహద్దుల్లో డ్రోన్ల నిఘా:**

మండల సరిహద్దుల్లో ఉన్న గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు సాగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు ఆదేశించారు. "సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అక్రమ రవాణా లేదా ఇతర అసాంఘిక పనులకు తావు లేకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలి. అవసరమైన



చోట అధునాతన డ్రోన్ కెమెరాల సహాయంతో నిరంతరం పర్యవేక్షించాలి" అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. టెక్నాలజీని వాడుకుంటూ నేరగాళ్ల ఆటకట్టించాలని సూచించారు.

**ప్రజలకు జవాబుదారీగా ఉండాలి:**

అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత కావాలని, స్టేషన్‌కువచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని చెప్పారు. గ్రామాల్లో చెడు నడత గల వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.

## చింతలపూడి పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు.

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఫిబ్రవరి 07**

ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయ్యాయని నగర కమిషనర్ అంబటి రాంబాబు తెలిపారు. దశాబ్దాల కాలంగా నెలకొని ఉన్న రోడ్లు, డ్రైనేజీల సమస్యను పరిష్కరించేందుకు స్థానిక శాసనసభ్యులు సొంగ. రోషన్ కుమార్ ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించే లాగున చర్యలు తీసుకున్నారు. దీనితో ప్రభుత్వం నగర పంచాయతీ అభివృద్ధిలో భాగంగా మొదటి విడత డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణానికి 4. 86 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్టు జీవో జారీ చేసిందని కమిషనర్ తెలిపారు .



# ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 07,



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కాపాడాలని సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు దుగ్గిరాల నారాయణరావు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో యర్రంపేట గ్రామంలో నారాయణ రావు ఆధ్వర్యంలో వి బి జి రాంజీ ఉపాధి హామీ చట్టని రద్దుచేసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చింతలపూడి దుర్గారావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని , భారతదేశ చరిత్రలో కష్టజీవుల బ్రతుకులలో ఎంతో మేలు చేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి ఒక చారిత్రాత్మక సందిగ్ధంలో భారతదేశ ప్రజలను పడేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దశబ్దాల నుండి కమ్యూనిస్టు పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు అనేక పోరాటాలు చేసి పేదవాని ఆకలి తీర్చడం కోసం పని చూపించండి, తిండి అయినా పెట్టండి అనే నినాదాలతో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టానికి, పేరు మార్చాలి అనుకోవడం బిజెపి ప్రభుత్వం భారతదేశానికి చేసే ద్రోహమేనని మండిపడ్డారు. ఈనెల తొమ్మిదవ తేదీన ఎంపీడీవో కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని ఉపాధి హామీ కూలీలంతా విజయవంతం చేయాలని దుర్గారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దకాపు, కాశి, ఆదినారాయణ, శ్రీను, తోట ఆంజనేయులు, కొణి జర్ల సత్యనారాయణ, యాదవుల దుర్గారావు, శానం గంగరాజు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కలల రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీ నిర్మాణంతో నూతన అధ్యాయానికి శ్రీకారం

## శాప్ డైరెక్టర్ శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరి



జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 07,

సిలికాన్ వ్యాలీ తరహాలో భవిష్యత్ ప్రపంచ టెక్నాలజీకి అమరావతి క్వాంటం వ్యాలీ వేదిక కానుంది దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ మన రాష్ట్రంలో ఏర్పాటు కావడం మనందరికీ గర్వకారణం హైటెక్ సిటీతో ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చిన విజనరీ నాయకత్వంలో, క్వాంటం వ్యాలీతో నవ్యాంధ్ర సరికొత్త చరిత్రను లిఖించబోతోంది,

గ్లోబల్ టెక్నాలజీలో సరికొత్త విప్లవం అమరావతి క్వాంటం వ్యాలీ భవిష్యత్తులో నవ్యాంధ్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన వెన్నెముకగా క్వాంటం వ్యాలీ మారనుంది భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనలో గేమ్ చేంజర్ గా క్వాంటం టెక్నాలజీ నిలవనుంది ప్రపంచస్థాయి ఐటీ దిగ్గజ సంస్థలను ఒప్పించి, అమరావతికి రప్పించడంలో.. ఐటీ శాఖ మంత్రిగా లోకేష్ కృషి అభినందనీయం అమరావతిని గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో నిలబెట్టే క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు వెనుక ఆయన పాత్ర మరువలేనిది అని ఆమె అన్నారు.

# జిల్లా మారిన సచివాలయం బోర్డు పై ప్రకాశం జిల్లా పేరు మారలేదు

ఫిబ్రవరి 7 జనసముద్రం న్యూస్
అర్ధవీడు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు




మార్కాపురం జిల్లా అర్ధవీడు మండలం రంగాపురం గ్రామ సచివాలయం పై ప్రకాశం జిల్లా గానే ఉంది కానీ మండల అధికారులు కానీ సచివాలయ అధికారులకు, కానీ స్థానిక సర్పంచి కి కూడా సచివాలయం బోర్డుపై ఉన్న ప్రకాశం జిల్లాను మార్కాపురం జిల్లాగా మార్చాలని ఆలోచన ధోరణి కూడా లేకపోవడం విడ్డూరంగా ఉందని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

అర్ధవీడు మండల అధికారులు జిల్లా యంత్రాంగం ఆలోచన చేయాల్సి ఉంది,అయితే జిల్లా మారి 2 నెలలు పూర్తవుతున్న కూడా సచివాలయ అధికారులు స్థానిక సర్పంచ్ కి మార్కాపురం జిల్లా అయిందని తెలియదా? తెలియకుండానే ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్నారా?

ఏజిల్లాలోపనిచేస్తున్నారు?ఇప్పటికైనా పై అధికారులు దృష్టి సారించి ప్రకాశం జిల్లాగా ఉన్న బోర్డును మార్కాపురం జిల్లాగా మార్చాలని, స్థానిక ప్రజలు కోరుచున్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలలో నూతన ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ




జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, ఫిబ్రవరి 7;


డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలలో ఐదవ తరగతి మరియు ఇంటర్ లో నూతన ప్రవేశాలు కోసం దరఖాస్తులను కార్డ్స్ బాలబాట ద్వారా చేయిస్తున్నట్లు కార్డ్స్ బాలబాట దుర్గి మండల (ఏరియా కోఆర్డినేటర్) ఏసిఓ కుక్కమూడి ప్రమీల ఒక ప్రకటనలో తెలిపారు.

శనివారం దుర్గిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని అంబేద్కర్ గురుకులాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి సంబంధించి దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుకులాలలో నూతన ప్రవేశాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వటం జరిగిందని, దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి 19 ఆఖరి తేదీ అని, మండలంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, గ్రామీణ నిరుపేద, పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తమను సంప్రదించాలని కోరారు.

అలాగే 6వ తరగతి నుండి
10 వ తరగతి వరకు ఉన్న ఖాళీలలో అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రకటనను తెలిపిన వారిలో కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ ఉన్నారు.

ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ ఎవర్నెస్ ఆర్గనేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు, జమ్మలమడక టిడిపి మాజీ ఎంపీటీసీ మెంబర్ పరిమళ్ళ రాజారావు పాల్గొన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు... 6304175424, 8121407397.

# వడ్డీ రఘురాం పరామర్శ"



తాడేపల్లిగూడెం (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):

తాడేపల్లిగూడెం రూరల్ మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన ఈదర వెంకటేశ్వరరావు ఏఎంసీ మాజీ డైరెక్టర్ అకాల మరణశీ చెందారు. ఈ విషయం తెలుసుకొని మన తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ వడ్డి రఘురాం నాయుడు పరామర్శించి వారి కుటుంబనికి ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా కీర్తి నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి సేపినాయక్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 7

లక్కిరెడ్డిపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు చైర్మన్ ఎస్ ఎం డి సెపి నాయక్ ప్రజా కీర్తి నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ ప్రజా కీర్తి పత్రిక దినదినాభివృద్ధి చెందుతూ ప్రజల మన్నలను పొందుతుందని ఇలాగే బాగా అభివృద్ధి పథంలోకి రావాలని ఆశిస్తున్నట్లు తెలిపాడు ఈ కార్యక్రమంలో వై రవీంద్ర మహమ్మద్, అహ్మద్ అలీ, చిన్నప్ప, తదితరులు పాల్గొన్నారు

# లింగపాలెం గ్రామంలో దాడులు బొర్రా సర్వేశ్వరరావు (తండ్రి: చంద్రయ్య) అను వ్యక్తి వద్ద నుండి 11 మద్యం సీసాలు స్వాధీనం

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఫిబ్రవరి 07






ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శ్రీమతి బి. శ్రీలత , ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కే. నాగ ప్రభు కుమార్ మరియు ఏలూరు జిల్లా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ అవులయ్య వారి ఆదేశాల మేరకు, చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని లింగపాలెం మండలం లింగపాలెం గ్రామంలో ఈరోజుపీజీర్స్ లో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా

లింగపాలెం మండలం, లింగపాలెం గ్రామంలో దాడులు నిర్వహించగా బొర్రా సర్వేశ్వరరావు (తండ్రి: చంద్రయ్య) అను వ్యక్తి వద్ద నుండి 11 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని, అతనిపై కేసు నమోదు చేయడమైనది.

అనంతరం చింతలపూడి మండలం లోని పాత నాటు సారాయి నేరస్తులు ఐదుగురు వ్యక్తులను చింతలపూడి మండల తహసిల్దార్ (ఎం.ఆర్.ఓ.) వారి ఎదుట బైండోవర్ చేయడం జరిగినది.

ఈ సందర్భంగా ఎమ్మార్వో , మరల ఎక్సైజ్ నేరాలకు పాల్పడినట్లయితే ప్రభుత్వ పథకాలను రద్దు చేయబడతాయని హెచ్చరించారు.

అదేవిధంగా, చింతలపూడి గ్రామంలో ఎక్సైజ్ నేరాలకు పాల్పడిన వ్యక్తిపై రూ. 4,000/- అపరాధ రుసుము విధించడం జరిగినది.

అనంతరం, ప్రగడవరం గ్రామంలో ఒక కల్లు దుకాణం నుండి రసాయినిక పరీక్షల నిమిత్తం శాంపిల్ తీయడమైనది.

అలాగే ప్రగడవరం గ్రామంలోని లోని మద్యం దుకాణంలో తనిఖీలు నిర్వహించి, ఎంఆర్పీ ప్రకారం అమ్మకాలు జరుగుతున్నాయా లేదా అన్నదానిపై పరిశీలన చేయడం జరిగినదని చింతలపూడి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. అశోక్ తెలిపినారు.

ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్. ఐ. లు అబ్దుల్ ఖలీల్ మరియు జె. జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ. పి. అశోక్ తెలిపారు.

# ఒంటిమిట్టలో ఘనంగా ఏడు శనివారాల వ్రతం పూజలు

- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న జనసేన పార్టీ సమన్వయకర్త అతికారికృష్ణ
- కిరణ్ స్వామి ఏర్పాటుచేసిన చీరల పంపిణీలో పాల్గొన్న అధికారి కృష్ణ





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 7:

ఒంటిమిట్ట మండల కేంద్రంలో జనసేన పార్టీ నాయకులు యనమదాల కిరణ్ స్వగృహంలో శనివారం నిర్వహించిన ఏడు శనివారాల వ్రతం కార్యక్రమం అత్యం భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణం నడుమ ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి వేద పండితుల సమక్షంలో గణపతి పూజ, కలశ స్థాపన, నవగ్రహ పూజలతో ప్రారంభమైన ఈ వ్రత కార్యక్రమం వేద మంత్రోచ్చారణల మధ్య సాగింది. అనంతరం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, దీపారాధన ఘనంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు. అతిగారి కృష్ణ స్వామివారికి భక్తితో పూజలు అర్పిస్తూ రాష్ట్ర ప్రజల శాంతి, సుభిక్షత, కుటుంబ సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పూజా కార్యక్రమాల అనంతరం యనమదాల కిరణ్ కుటుంబ సభ్యులను అభినందించిన అతిగారి కృష్ణ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తి భావనను పెంపొందించడంతో పాటు మానవీయ విలువలను బలపరుస్తాయని అన్నారు. సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షిస్తూ వాటితో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం

అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేద మహిళలకు(500) చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా, అధికారి కృష్ణ చేతుల మీదుగా చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారుగ్రామానికి చెందిన అనేకమంది మహిళలు చీరలు స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. తదనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదానంమహాదానం అన్న భావనకు అనుగుణంగా ఈ కార్యక్రమం సర్వత్రా ప్రశంసలు అందుకుంది.

ఈ కార్యక్రమానికి యనమదాల కిరణ్ స్వామి పిలుపుమేరకు కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అతిగారి కృష్ణ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వర్ రెడ్డి, ఏజీపీ, లాయర్ నారాయణ, బొబ్బిలి రాయుడు, డాక్టర్ శివ, నిత్యానంద రెడ్డి, కత్తి ఐవారయ్య, కత్తి చంద్ర, రైల్వే స్టేషన్ కుమార్, రోశయ్య, బోర్సు శ్రీను, జనసేన వీర మహిళలు, జనసేన కార్యకర్తలు, జనసైనికులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మొత్తంగా ఒంటిమిట్టలో నిర్వహించిన ఈ ఏడు వారాల వ్రతం కార్యక్రమం భక్తి, సంప్రదాయం, సేవా భావనకు ప్రతీకగా నిలిచి గ్రామంలో ఆధ్యాత్మిక శోభను పెంచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# యల్.బి.ఆర్.సి.ఇ లో ఘనంగా 28వ వార్షికోత్సవ వేడుకలు.

మైలవరం ఫిబ్రవరి 7: జనసముద్రం న్యూస్
ప్రతినిధి:(జి. అశోక్)





ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరంలోని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 28వ వార్షికోత్సవ వేడుకలను ది.07-02-2026 శనివారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వ్యవరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము పుట్టి పెరిగిన ఊరు ను మర్చిపోకుండా, ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఇటువంటి కళాశాల ను నిర్మించడం ఎంతో గర్వకారణమని, మైలవరం పరిసర గ్రామలనుంచి వేల మంది విద్యార్థులు చదువుకోవటానికి అవకాశం కల్పించిన లకిరెడ్డి బాలిరెడ్డి గారిని, వారి కుటుంబాన్ని ప్రస్తుతిస్తూ వారికి ఎల్లప్పుడూ తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థిని, విధ్యార్థులు టెక్నాలజీలో వచ్చే మార్పులకనుగుణంగా తమ భవిష్యత్తును రూపుదిద్దుకోవాలని, ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిశీచారు.

ఈ కార్యక్రమానికి శ్రీమతి శిరీష .పమ్మి , కన్సల్టింగ్ ప్రాక్టీస్ డైరెక్టర్ ,ఒరాకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్, వారు గౌరవ అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ విద్యార్థిని, విధ్యార్థులు చదువుతో పాటు వివిధ రకాల సర్టిఫికేషన్‌కోర్సు లను నేర్చుకోవాలని ,కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ లలో ప్రావీణ్యతను పెంపొందించుకోవాలని క్వాలిటీస్ నేర్చుకోవాలని, దానినిసరైన రీతిలో ప్రదర్శించగలిగినపుడే తమ లక్ష్యాన్ని చేరుకోగలరని మరియు జీవితంలో ఒకసారి ఓడిపోయిన తట్టుకొని నిబడగలగాలని తెలుపుతూ తన జీవితంలో జరిగిన కొన్ని సంఘటనల్ని ఉదహరించారు.

కళాశాల కో.ఫౌండర్ మరియు హానరరీ ఛైర్మన్ .లకిరెడ్డి జయప్రకాష రెడ్డి మాట్లాడుతూ తల్లితండ్రుల శ్రమనుగ్రహించి,అధ్యాపకులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు కళాశాల కు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని వారిని ఆదర్శంగా తీసుకొనివిద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అలాగే ప్రతి ఒక్క విద్యార్థి చెడు అలవాట్లకు దూరంగా ఉండి , మంచి క్రమశిక్షణతో ఉంటే తద్వారా జీవితంలో రాణించగలరని తెలిపారు.

కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి , మాట్లాడుతూ ఆయన తన కుమారులను లకిరెడ్డి రాజ్ కుమార్ రెడ్డి, పసంద్ కుమార్ రెడ్డి కళాశాల లోని వారందరికీ పరిచయం చేశారు కళాశాలలోనే వివిధ పోటీలలో పాల్గొని సాంకేతికతను అందిపుచ్చుకొని అలాగే పోటీ ప్రపంచంలో రాణించడానికి అవసరమైన స్కిల్స్ ను తయారు చేసుకోవాలని క్యాంపస్ లోనే ఉద్యోగ ప్రయత్నాలలో సఫలం కావాలని కోరారు కళాశాల లో చదువుతో పాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగు పర్చుతామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు మరియు మెరిట్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందచేసారు. అనంతరం విద్యార్థిని ,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు మరియు కేరళ విద్యార్థులు తమ ఆటపాటలతో ఆహుతులను ఎంతగానో అలరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు .జి.శ్రీనివాస రెడ్డి , లకిరెడ్డి బాలిరెడ్డి ఛారిటబుల్ ట్రస్టీలు లకిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి , లకిరెడ్డి రాజ్ కుమార్ రెడ్డి, పసంద్ కుమార్ రెడ్డి , గోగులమూడి సాంబశివా రెడ్డి. సచ్చిదానందంశ్రీ. ఎస్. వి. నివృత ఎల్, ఫౌండర్ ఫ్యామిలీమెంబెర్, యస్. వి. యస్. దేవస్థానం కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. అప్పారావు పాల్గొన్నారు. చివరిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా .రమేష్ రెడ్డి వందనశీ సమర్పణ చేసారు.

# ఫిబ్రవరి 12 అఖిల భారత కార్మిక సమ్మె జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

గన్నవరం జన సముద్రం ప్రతినిధి సురేష్

అఖిల భారత కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం గన్నవరం పట్టణ పుర వీధుల్లో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని సిఐటియు క్రిష్ణా జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరరావు కామ్రేడ్ చింతపల్లి పాపారావు భవనం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. కామ్రేడ్ పాపారావు భవనం వద్ద నుండి జాతీయ రహదారి మీద గాంధీ బొమ్మ సెంటర్, తీన్ మూర్తి చౌక్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి వెంకటేశ్వర థియేటర్, చెంచుల కాలనీ కొత్తపేట, గాజుల పేట మీదుగా ర్యాలీ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ముగిసింది.

ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడు తూ కార్మిక కోడ్ ల రద్దు, కనీస వేతనం 26 వేలు అమలు, ఉపాధి హామీ పాత చట్టం అమలు, ప్రమాదకరమైన వ్యవసాయ చట్టాల రద్దు లాంటి డిమాండ్స్ తో ఈ సమ్మె జరుగుతుంది అని, ఈ సమ్మెలో కార్మికులు అందరు పాల్గొనాలని, యాజమాన్యం సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమం లో సిఐటియు, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి తాతబ్బాయి, ఎస్ సాంబశివరావు, కె ఏసుదాసు, ఎం ఆంజనేయులు, ఎం నాగేశ్వరావు, ముఠా, పంచాయతీ, బిల్డింగ్ రంగాల



కార్మికులు, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మిక సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలల రీయింబర్స్‌మెంట్ పెండింగ్ ఫీజు విడుదల చేయాలి

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి వినతి పత్రం అందజేసిన అసోసియేషన్ ప్రతినిధులు

జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 7:

ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు సంబంధించిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ సభ్యులు మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని వినయపూర్వకంగా కోరింది.

రాష్ట్రస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులు అందరికీ తెలిసిందేనని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలోని పల్నాడు జిల్లా వారీగా కళాశాలల యాజమాన్యాలు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఫీజుల తగ్గింపు, 202324 విద్యా సంవత్సరానికి సంబంధించిన మూడు ఇన్స్టాల్మెంట్లు ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటం, అలాగే ప్రస్తుత ప్రభుత్వంలో 202425, 202526 విద్యా సంవత్సరాలకు కేవలం 1 ఇన్స్టాల్మెంట్లు మాత్రమే విడుదల కావడంతో అనేక డిగ్రీ కళాశాలలు తీవ్ర



ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 6 ఇన్స్టాల్మెంట్లు విడుదల కాకపోతే అధ్యాపకుల జీతాలు, కళాశాలల నిర్వహణ, విద్యా నాణ్యత పై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు.

ఈ నెలలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఈ సమస్యను ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ నెల రోజుల్లో మంచి శుభవార్త వచ్చేలా ప్రయత్నిస్తానని ఆయన భరోసా ఇచ్చినట్లు అసోసియేషన్ పేర్కొంది.

రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పై ఆధారపడి విద్యను కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం సహృదయంతో స్పందించి వెంటనే నిధులు విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇతర రాష్ట్రాల్లో ఆందోళనలు, బంద్‌లు జరుగుతున్నా.. రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై, విద్యాశాఖ మంత్రి లోకేశ్ పై నమ్మకంతో తాము ఎలాంటి ఆందోళనలు చేయలేదని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఈ అంశంపై చొరవ చూపి విద్యార్థుల భవిష్యత్తును రక్షించాలని కృష్ణవేణి కాలేజీ ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య మరియు ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు కోరాయి.

# 12 వ తేదీన జరిగే దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చెయ్యండి సిఐటియు నాయకులు చీర్ల పుల్లారెడ్డి"



పెంటపాడు (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):

పెంటపాడు ప్రజాసంఘాల కార్యాలయం వద్ద సిఐటియు మండల కమిటీ సమావేశం దూలం ప్రసాదు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరవరపు రంగారావు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిర్ల పుల్లారెడ్డి ఆధ్వర్యంలో సమ్మె పుస్తకాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గతంలో అనేక సమ్మెలు జరిగాయని ఈ సమ్మె చాలా ప్రాముఖ్యత కలిగిన సమ్మె అని గతంలో కార్మిక వర్గమే తమ డిమాండ్ల కోసం సమ్మె చేసే వారిని ఇప్పుడు ఈ సమ్మెలో 11 జాతీయ కార్మిక సంఘాలు రాష్ట్ర ఫెడరేషన్లు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలుదారి సంఘం, చేతి వృత్తుదారులు అన్ని రంగాలు కూడా ఈ సమ్మెకు మద్దతు ప్రకటించాయని సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొంటామని వారు తెలియపరిచారు అని ఈ సమ్మె అన్ని వర్గాలను అడగదొక్కి ప్రయత్నం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు అన్ని రంగాలు కూడా వ్యతిరేకిస్తున్నాయని వారు తెలిపారు.

ప్రజలు ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పరిపాలన సాగించాలని కానీ ఈ ప్రభుత్వాలు బడ కార్పొరేట్ సంస్థలకు పెద్దపెద్ద పెట్టుబడిదారులకు ప్రయోజనాలు కల్పించే చట్టాలు తీసుకొచ్చాయని ఈ చట్టాల వల్ల మధ్యతరగతి ప్రజానీకం ఇబ్బందులకు గురువుతున్నారని వారు తెలిపారు. ఒకపక్క విద్య, వైద్యం నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటాయని కింద స్థాయి ప్రజానీకానికి చేసుకుంటానికి సరైన పనులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. చదువుకున్న యువతే యువకులకు ఉద్యోగ అవకాశాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తన విధానాలను మార్చుకుని ప్రజా సంక్షేమానికి పాటుపడాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిలువెత్తు సాగుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వద్దది సన్యాసిరావు, బర్ల బాలాజీ, ఆర్.అనురాధ, పి. రాజేశ్వరి, ఎం.జ్యోతి, టీ. సత్య మహాలక్ష్మి, జె. రామలక్ష్మి, పి.ముత్యం,బి. ఉమామహేశ్వరి, సిహెచ్. మాధవి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల కేరింతల మధ్య నలంద విద్యానికేత పాఠశాల 26వ వార్షికోత్సవం

## ముఖ్య అతిథులుగా ఎస్ఐ శోభ, ఎంఈఓలు చక్రి నాయక్, వెంకటసుబ్బయ్య





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 7

లక్కిరెడ్డిపల్లె టౌన్ స్థానికంగా ఉన్నటువంటి నలంద విద్యానికేతన్ హై స్కూల్ నందు పాఠశాల 26 వ వార్షికోత్సవ కార్యక్రమం పిల్లల కేరింతల మధ్య అంగరంగ వైభవంగా స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసింది స్కూల్ కరస్పాండ్ ఏఎస్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పాఠశాల స్థాపించి 26 సంవత్సరాల ప్రయాణంలో తనను నమ్మి స్కూల్లో పిల్లలను చేర్పించి తన ఎదుగుదలకు సహకరించిన ప్రతి ఒక్క పిల్లల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు అలాగే ఈ 26 సంవత్సరాలలో స్కూల్లో పనిచేసిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ వార్షికోత్సవంతోపాటు ఫేర్వెల్ డే సందర్భంగా తొమ్మిదవ తరగతి వారు 10వ తరగతి వస్తున్నారని ఆనందిస్తూ పదవ తరగతి వారు స్కూలు వదిలేసి వెళ్ళిపోతున్నందుకు బాధతో వీడ్కోలు చెప్తున్న అని తెలిపారు వచ్చినటువంటి అతిథులు మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు సంస్కారాన్ని కూడా నలంద విద్యానికేతన్ లో నేర్పిస్తున్నారని కొనియాడారు చదువు అనేది విజ్ఞానాన్ని, వికాసాన్ని, పెద్దలతో ఎలా ఉండాలో తోటి వారితో ఎలా ఉండాలో నేర్పిస్తుందని తెలిపారు అజ్ఞానం అనే చీకటిని చదువు అనే వెలుగుతో ప్రతి ఒక్క విద్యార్థి తన దైనందిత జీవితాన్ని గడపాలని సూచించారు పదవ తరగతి పిల్లలు పబ్లిక్ పరీక్షలు బాగా రాసి అమ్మానాన్నలకు మంచి పేరు తీసుకురావాలని అలాగేచదువుచెప్పినఉపాధ్యాయునిఉపాధ్యాయులకు స్కూలు యాజమాన్యానికి కృతజ్ఞతులై ఉండాలని తెలిపారు తదనంతరం స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసినటువంటి విందు భోజనాలు ఆరగించి పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు, డీజేతో సినిమా పాటలు నృత్యాలు చేస్తూ, జబర్దస్త్ స్కిట్లు వేస్తూ వచ్చినటువంటి తల్లిదండ్రులను అతిథులను తోటి విద్యార్థినీ విద్యార్థులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అలరించారు ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, స్కూల్ యాజమాన్యం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పేద కుటుంబానికి అండగా దేవినేని అవినాష్, వైఎన్ఆర్ఛారిటీస్: ఉపాధి కోసం బడ్డీ కొట్టు పంపిణీ

విజయవాడ (క్రీస్తురాజపురం),
జన సముద్రం ప్రతినిధి సురేష్ ఫిబ్రవరి 07:

ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఒక నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ దేవినేని అవినాష్ మరియు వైఎన్ఆర్ ఛారిటీస్ మానవత్వాన్ని చాటుకున్నారు. ఉపాధి కోల్పోయి కష్టాల్లో ఉన్న సదరు కుటుంబానికి స్వయంఉపాధి మార్గాన్ని చూపి ఆసరాగా నిలిచారు.

**బాధిత కుటుంబం:** తూర్పు నియోజకవర్గం 5వ డివిజన్, క్రీస్తురాజపురానికి చెందిన .సిహెచ్కి.రణ్, సిహెచ్. దేవిక దంపతులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

**తక్షణ స్పందన:** తమకు జీవనోపాధి కల్పించాలని ఆ దంపతులు దేవినేని అవినాష్‌ను కోరగా, ఆయన వెంటనే స్పందించి వైఎన్ఆర్ఛారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు.

**సాయం:** అవినాష్ సూచన మేరకు, యలమంచిలి జయప్రకాష్ తక్షణమే స్పందించి ఆ కుటుంబం




గౌరవంగా బతికేందుకు వైఎన్ఆర్ ఛారిటీస్ ద్వారా ఒక బడ్డీ కొట్టును శనివారం అందజేశారు.

**నిరుపేదలకు సాయమే లక్ష్యం:**


ఈ సందర్భంగా యలమంచిలి జయప్రకాష్ మాట్లాడుతూ.. నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి సాయం చేయడమే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దేవినేని అవినాష్ చొరవతో కిరణ్ కుటుంబానికిఉపాధి మార్గం చూపడం సంతోషంగా ఉందన్నారు. తమ కష్టాలను గుర్తించి ఉపాధి కల్పించిన దేవినేని అవినాష్‌కు, వైఎన్ఆర్ ఛారిటీస్‌కు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్‌తో పాటు, డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

దీనికి సంబంధించి ఏదైనా సోషల్ మీడియా పోస్ట్ లేదా ఫోటో క్యాప్షన్స్ కూడా రాయమంటారా?

# బీసీవై కన్వీనర్ గా సుబ్బు యాదవ్

**పోలవరం నియోజకవర్గ బీసీవై కన్వీనర్ గా నియమితులైన సుబ్బు యాదవ్ ని అభినందిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు బిఆర్ యాదవ్**



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల
రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 07,

భారత చైతన్య యువజన పార్టీ పోలవరం నియోజకవర్గ యూత్ కన్వీనర్ గా తన నియామకం జరిగినట్లు కొయ్యలగూడెం గ్రామవాసి మువ్వా సుబ్బు యాదవ్ బుధవారం పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ తనకు నియామక పత్రం అందజేసి అభినందనలు తెలిపారు అన్నారు. పోలవరం నియోజకవర్గంలో అత్యధిక శాతం ఉన్న బీసీలను కలుపుకొని బీసీవై పార్టీ ప్రతిష్టతకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సుబ్బు యాదవ్ ను టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అభినందించింది. మార్చి నెలలో రామచంద్ర యాదవ్ పోలవరం నియోజకవర్గ పర్యటనకు విచ్చేయనున్నట్లు సుబ్బు యాదవ్ తెలిపారు. ఏడు మండల కేంద్రాలలో బీసీవై మండల యూత్ అధ్యక్షుల నియమకాన్ని నెలాఖరులోగా పూర్తి చేస్తామని ఔత్సాహికులైన యువత దరఖాస్తు చేసుకోవలసిందిగా సుబ్బు యాదవ్ సూచించారు.

# రమాబాయి అంబేద్కర్ త్యాగం వెలకట్టలేనిది: జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



గన్నవరం: జనసముద్రం ప్రతినిధి సురేష్

అంబేద్కర్ ఉన్నత చదువుల కోసం పిడకలు అమ్మి, తన కన్నబిడ్డలు కళ్లముందే మరణిస్తున్నా ఆ శోకాన్ని భరిస్తూ భర్తను ప్రోత్సహించిన మహా ఇల్లాలు రమాబాయి అంబేద్కర్ అని గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి కొనియాడారు. రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి సందర్భంగా శనివారం గన్నవరం రాయనగర్‌లోని జెడ్పీటీసీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ:

త్యాగమూర్తి రమాబాయి: పేద ప్రజల బానిస బతుకుల విముక్తి కోసం తన భర్త చదువుకోవాలని, అందుకోసం తాను ఉపవాసాలు ఉంటూ అనారోగ్యాన్ని సైతం లెక్కచేయని త్యాగశీలి రమాబాయి అని పేర్కొన్నారు.

రాజ్యాంగ ఫలాలు: నేడు మహిళలకు విద్య, ఉద్యోగ అవకాశాలు, ఓటు హక్కు లభించాయంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే సాధ్యమైందని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.

స్మృతివనం – జగన్ అడుగుజాడలు: విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని, స్మృతివనాన్ని నిర్మించిన చరిత్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనని ఆమె గుర్తు చేశారు. అక్కడ ఉన్నత చదువుల కోసం లైబ్రరీని కూడా ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తిరువీధి రవి, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ సెల్ జిల్లా నాయకుడు పొలిమేర పేతురు మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచంలోనే మహోన్నత వ్యక్తిగా కొనియాడబడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఈదా పద్మ, కూనపురెడ్డి రజిని, వైష్ణవి, మేరీ, బుజ్జి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

## జాతీయ సమ్మెను జయప్రదం చేయండి




లక్కిరెడ్డిపల్లి,జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 7

కార్మికులకు నష్టం చేకూర్చే లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా మరియు కనీస వేతనాల కోసం ఫిబ్రవరి 12న జరిగే జాతీయ సమ్మెలో అంగన్వాడీ లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని శుక్రవారం మండల కేంద్రం లో సీఐటీయూ లక్కిరెడ్డి పల్లి మండల స్థాయి కార్మికుల సమావేశంలో ఐసీడీ యస్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐ టీ యూ )ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జె. సుకుమారి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకుడు శ్రీనివాసులరెడ్డి సీఐటీయూ నాయకులు రామాంజులు కార్మికుల సంఘం యం. సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 12న దేశంలోని కోట్లాదిమంది కార్మికులు ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ కార్మికులందరూ కూడా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమ్మె. పోస్టర్లు కరపత్రాలు సమ్మె బుక్లెట్స్ విడుదల చేశారు. ఐసీడీయస్ కేంద్ర బడ్జెట్ లో నిధులు తగ్గించారని పరోక్షంగా కొత్త సెంటర్స్ ఉద్యోగాలను, పర్మినెంట్ చేయడం. వేతనాలు పెంచడం పిల్లలకు సరిపడా నాణ్యమైన పౌష్టికఆహారం అందించడం పై పెద్ద. ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.పనిగంటలు ఎనిమిది నుంచి 12 కు పెంచారు. ఓవర్ టైం కు అదనపు జీతం చెల్లించకుండా చేశారు. పదిమంది కార్మికులు ఉంటే ఈఎస్ఐ వర్తించాలని ఇప్పటివరకు ఉంటే దానిని 20 మందికి పెంచారు. దీనివలన కోట్లాదిమంది కార్మికులు ఈఎస్ఐకి దూరమవుతారు. ఇలాంటి ఎన్నో రకాల కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులందరూ ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లు రేష్మ గంగులమ్మ ఫాతిమా భాగ్యమ్మ లక్షమమ్మ నరేష్ షహీనా లు పాల్గొన్నారు

# తండోపతండాలుగా శ్రీ వేంకటేశ్వరుని దర్శించుకున్న భక్తులు







జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.07.

మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా బారులు తీరారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# లక్కిరెడ్డిపల్లి వీధిలైట్లు పునరుద్ధరణనను పరిశీలన



లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 07

మండలంలోని 15వ వార్డులోని పంచాయితీ ఆధ్వర్యంలో వీధిలైట్లు మరమ్మతులు కూడా శరవేగంగా అన్ని ఏర్పాట్లు. పంచాయితీ సిబ్బంది పనితీరు పట్ల ప్రజలు పెద్ద ఎత్తున్న హర్షం వ్యక్తం చేస్తున్నారు వీధిలైట్లు పునరుద్ధరణ పరిశీలిస్తున్న సర్పంచ్. చెంద్ర్యుడు సయ్యద్ అహ్మద్ ముక్తార్. రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## షూటింగ్‌బాల్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ, ప్రోత్సాహకాలు అందిస్తాము
## శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు




**తిరుపతి, ఫిబ్రవరి 07 జనసముద్రం ప్రతినిధి సురేష్**
దక్షిణ మండల షూటింగ్‌బాల్ పోటీలలో భాగంగా, ఐదవ దక్షిణ మండల షూటింగ్‌బాల్ టోర్నమెంట్‌ను శనివారం తిరుపతిలోని ఎస్.వి. ఆర్ట్స్ యూనివర్సిటీ క్రీడా మైదానంలో సాప్ చైర్మన్ రవి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో మాట్లాడుతూ, షూటింగ్‌బాల్ క్రీడ భారతదేశంలో 45 సంవత్సరాలుగా ఆచరణలో ఉందని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులు తమకు నచ్చిన క్రీడలను ఎంచుకుని క్రమం తప్పకుండా సాధన చేయాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను గుర్తింపు పొందిన క్రీడలు ఆడేలా ప్రోత్సహించాలని, తద్వారా వారు విద్య, ఉపాధి మరియు కెరీర్ అవకాశాల నుండి ప్రయోజనం పొందగలరని ఆయన సలహా ఇచ్చారు.
**అనంతరంరవినాయుడుమాట్లాడుతూ,**
క్రీడాకారులను ప్రోత్సహించాలనే బలమైన సంకల్పంతో సంకీర్ణ ప్రభుత్వం ఇటువంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం గర్వకారణమని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదిగేలా చేయడానికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహక చర్యలు చేపడుతోందని ఆయన చెప్పారు. యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఈ రాష్ట్ర, జాతీయ స్థాయిక్రీడాకార్యక్రమాలుచాలాఉపయోగపడతాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో షూటింగ్‌బాల్ క్రీడాకారుల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ మరియు ప్రోత్సాహకాలను అందించిప్రభుత్వంఎల్లప్పుడూ అండగా ఉంటుందని రవి నాయుడు తెలిపారు. షూటింగ్‌బాల్ క్రీడ అభివృద్ధికి వివిధ పోటీలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ షూటింగ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుష రాముడును ఆయన ప్రత్యేకంగా శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో షూటింగ్‌బాల్ ఫెడరేషన్ పరిశీలకుడు ఇళయరాజన్, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ తరపున పరిశీలకుడిగా తిరుపతి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్, తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ, మధు, రాజా రెడ్డి, రంజిత్ నాయుడు, పవన్, గోపి, లోకేష్, భరత్, హర్ష, పోటీల నిర్వాహకుడు నాగరాజు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సిబ్బంది మరియు తెలుగు యువ సభ్యులు పాల్గొన్నారు.

## తిమ్మమ్మ మర్రిమాను ప్రాంగణంలో శ్రీ కృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ





**- పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు మరియు ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్**
**- రాయలవారి ఆశయాలను చాటుతున్న సేవా సమితి కృషి అభినందనీయం - సుగవాసి ప్రసాద్ బాబు**

**నంబల పూలు కుంట జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 7**
శ్రీ సత్యసాయి జిల్లా నంబుల పూలకుంట మండలం గూటిబైలు గ్రామంలో వెలసిన జగత్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిమ్మమ్మ మర్రిమాను ప్రాంగణంలో శ్రీ కృష్ణదేవరాయల విగ్రహాన్ని శనివారం ఘనంగా ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ కందికుంట ప్రసాద్ కైవార్యం డాక్టర్ ఎంఎస్ జయరాం , అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయి లోకేష్ హాజరయ్యారు. బలిజ సంఘం నాయకులతో కలిసి వారు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప పాలకుడు శ్రీ కృష్ణదేవరాయలని, ఆయన విగ్రహాన్ని ఈ పవిత్ర పుణ్యక్షేత్రంలో ఆవిష్కరించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. రాయలవారి హయాంలో కళలు, సాహిత్యం మరియు ధర్మం వర్ధిల్లాయని,అదేబాటలోమనమందరంపయనించాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు, బలిజ సంఘంముఖ్యనాయకులుమరియుస్థానికతెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ ఫీజు విడుదల చేయాలని
### ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసిన అసోసియేషన్ ప్రతినిధులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 7;**
ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు సంబంధించిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ సభ్యులు మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని వినయపూర్వకంగా కోరింది.
రాష్ట్రస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులు అందరికీ తెలిసిందేనని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలోని పల్నాడు జిల్లా వారీగా కళాశాలల యాజమాన్యాలు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఫీజుల తగ్గింపు, 202324 విద్యా సంవత్సరానికి సంబంధించిన మూడు ఇన్స్టాల్మెంట్లు ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటం, అలాగే ప్రస్తుత ప్రభుత్వంలో 202425, 202526 విద్యా సంవత్సరాలకు కేవలం 1½ ఇన్స్టాల్మెంట్లు మాత్రమే విడుదల కావడంతో అనేక డిగ్రీ కళాశాలలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.
ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 6 ఇన్స్టాల్మెంట్లు విడుదల కాకపోతే అధ్యాపకుల జీతాలు, కళాశాలల నిర్వహణ, విద్యా నాణ్యత పై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు.
ఈ నెలలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఈ సమస్యను ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ నెల రోజుల్లో మంచి శుభవార్త వచ్చేలా ప్రయత్నిస్తానని ఆయన భరోసా ఇచ్చినట్లు అసోసియేషన్ పేర్కొంది.
రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ పై ఆధారపడి విద్యనుకొనసాగిస్తున్నారని,ప్రభుత్వం సహృదయంతో స్పందించి వెంటనే నిధులు విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇతర రాష్ట్రాల్లో ఆందోళనలు, బంద్‌లు జరుగుతున్నా.. రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై, విద్యాశాఖ మంత్రి లోకేశ్ పై నమ్మకంతో తాము ఎలాంటి ఆందోళనలు చేయలేదని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఈ అంశంపై చొరవ చూపి విద్యార్థుల భవిష్యత్తును రక్షించాలని ఎస్వీఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య, వికాస్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, చక్రధర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ మరియు ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు కోరాయి.

## సాంకేతిక విద్యతోనే విజయం సాధ్యం డ్రోన్ ఫెస్ట్‌లో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు




**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**
పాఠశాల దశలో విద్యార్థులు కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని,
అలసత్వంగా సమయాన్ని వృథా చేస్తే జీవితాంతం బాధపడాల్సిన పరిస్థితి వస్తుందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు విద్యార్థులకు హితవు పలికారు.
విజయవాడ గురునానక్ కాలనీ డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన డ్రోన్ ఫెస్ట్ విద్యార్థులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హాజరయ్యారు. విద్యార్థులు తయారుచేసినడ్రోన్లు,3డీ ప్రింటర్‌తో రూపొందించిన బొమ్మలు, ఏఐ ఆధారిత రోబోట్లు తదితర ప్రాజెక్టులను స్కూల్ కరస్పాండెంట్ సూరపనేని నాగేశ్వరరావు, ఐలా మాజీ ప్రెసిడెంట్ సుంకర దుర్గప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయాప్రాజెక్టుల పనితీరును విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.
**ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ**
డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం స్కూల్ 44 సంవత్సరాలుగా చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ కొనసాగడం సామాన్య విషయం కాదన్నారు.
డ్రోన్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు.
భారతదేశంలో విప్రో, ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్ లాంటి ఆవిష్కరణల ఆధారిత కంపెనీలు మరింతగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్యభట్ట తరహాలో పరిశోధనలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, 150 కోట్ల జనాభా ఉన్న దేశంలో స్టార్టప్‌లు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. గమ్యం లేని ప్రయాణం ఎప్పటికీ విజయాన్ని అందించదని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తెలుగులో కూడా రాణించాలని, మాతృభాషనుకాపాడుకోవాల్సినబాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇంగ్లీష్ అవసరం ఉన్నప్పటికీ మన భాష, సంస్కృతిని మర్చిపోవద్దని హితవు పలికారు. విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.
స్కూల్ కరస్పాండెంట్ సూరపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు డ్రోన్ ఫెస్ట్‌కు విచ్చేసిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యాంజలి 2.0 పై శిక్షణ కార్యక్రమం




**దొనకొండ ఫిబ్రవరి 7 జనసముద్రం :**
మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం విద్యాంజలి 2.0 కార్యక్రమం జరిగినది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి ఎన్ సాంబశివరావు మరియు మండల విద్యాశాఖ అధికారి 2 షేక్ అమీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వ విద్య మంత్రిత్వ శాఖ ప్రారంభించిన విద్యాంజలి 2.0 గురించి వినూత్న స్వచ్ఛంద కార్యక్రమం గురించి వివరించారు. మండల విద్యాశాఖ అధికారి ఎస్.కె అమీర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సమాజం మరియు వాలంటీర్స్, స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యం ద్వారా ఇచ్చే నైపుణ్యతను మెరుగు పరసటముతో పాటు పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పించడంతో విద్యాంజలి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా ఎస్.కె అమీర్ మండల విద్యాశాఖ అధికారి 2, యాడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గుడిమెట్ల కోటయ్య, తెల్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి లీలా కుమారి, తెల్లబాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గుమ్మ నారాయణ వ్యవహరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి రామాంజనేయులు మరియు మండలంలోఅన్నిప్రభుత్వపాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ ను, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన తాడేపల్లిగూడెం కాపు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు“



**తాడేపల్లిగూడెం (జనసముద్రం న్యూస్ ప్రతినిధి) :**
అంబటి రాంబాబు ఇంటి మీద దాడి చేసిన కుటమి నాయకులను కఠినంగా శిక్షించాలని ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తాడేపల్లిగూడెం కాపు సామాజిక వర్గం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా కాపు నాయకులు
వెలనాటి సత్తిబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కాపు సామాజిక వర్గం మీకు మీ కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.
అలాగే అంబటి కుమార్తె మౌనిక కు ధైర్యం కల్పిస్తూ
బీసీ సంఘం నాయకులు, రెడ్డి సామాజిక వర్గ నాయకులు దీని తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్ఆర్సిపి పార్టీ మీకు అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ దాడిని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నారని తెలిపారు. వారు మాట్లాడుతూ
అంబటి రాంబాబు ఒక కాపు సామాజిక వర్గానికే కాకుండా బడుగు, బలహీన వర్గాలందరికి ఒక రోల్ మోడల్ గా ఉంటారని వారు అన్నారు .ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని రాబోయే రోజులు మంచి రోజులు వస్తాయని వారుధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ
వైఎస్ఆర్సిపి నాయకులు చిటికెన ప్రసాద్, సుచిత్ర రెడ్డి, ఫ్లెక్సీ రాజా, వీరమళ్ళ సుబ్రహ్మణ్యం,కొనకల్ల బుల్లి వెంకయ్య,శనగన సత్యనారాయణ,కట్టా రాంబాబు, కాసాని ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మంత్రి నాదెండ్లకు ఘనసాగతం పలికిన జనసేన నాయకులు




**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ ఉంగుటూరు శాసనసభ్యులు పచ్చమట్ల ధర్మరాజు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కో టికలపూడి గోవిందరావు ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడుఐఎస్‌జగన్నాధపురంశ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయమునకు విచ్చేసారు గణ స్వాగతం పలికిన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జిల్లా కార్యదర్శి గడ్డమునకు రవికుమార్ జంగారెడ్డిగూడెం ఆర్డీవో చిన్న తిరుపతి ఈవో ఎమ్మార్వో సంబంధిత అధికారులు మంత్రివర్యులు కి ఘన స్వాగతం పలికారు
రేపు జరగబోయే శివరాత్రి ఉత్సవాలు శ్రీ శ్రీ కొచ్చర్లకోట నరసింహం గురువుగారు మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలని మంత్రివర్యులు అధికారులకు సూచించారు తదనంతరం మంత్రాలయ దర్శనం ప్రత్యేక పూజలు నిర్వహించారు

## ప్రతి కార్యకర్త, నాయకులకు వైఎస్ఆర్సిపి పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుంది
## -ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదు




**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 07**
తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి , అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి
వైయస్సార్సీపి పార్టీ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి అండగా ఉంటుందని, ఎవరు అధైర్పడాల్సిన అవసరం లేదని, గ్రామస్థాయి నుండి మండల స్థాయి మొదలుకొని నియోజకవర్గస్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త అడుగులు వేయాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి కి సూచించారు. విజయవాడ తాడేపల్లిలోని తన నివాసంలో మాజీ ముఖ్యమంత్రి. వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి పార్టీ కార్యకర్తలు, నాయకులు పై జరుగుతున్న దాడులు, బెదిరింపులపై వారు జగన్మోహన్ రెడ్డి కి వివరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి . సుదర్శన్ రెడ్డి కలిసి జగన్మోహన్ రెడ్డి ని దుశాలువాళ్ళతో సత్కరించారు. మునుముందు మంచి రోజులు వస్తాయని, ప్రతి కార్యకర్త, నాయకులు కలిసి వైయస్సార్సీపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు వారు తెలిపారు. అనంతరం లక్కిరెడ్డిపల్లె సాక్షి విలేకరి నరసింహ రాజు పై గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో దాడికి యత్నించిన సంఘటనను జగన్మోహన్ రెడ్డి కి వారు వివరించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,ఫిబ్రవరి,08,2026

## 2047 నాటికి దేశంలోనే ఏపీ నంబర్ వన్: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు




**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 7, జనసముద్రం న్యూస్ :**
2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని, దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే. రామ్మోహన్ నాయుడు తెలిపారు. శనివారం రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 202627 కేంద్ర బడ్జెట్ యువత ఆకాంక్షలు, దేశాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూపొందించారని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచంలోనే భారత్ నేడు 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం ప్రధాని మోడీ దార్శనికతకు నిదర్శనమన్నారు. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, విశాఖ రైల్వే జోన్ వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం తగిన కేటాయింపులు చేసిందని వివరించారు. హైస్పీడ్ రైల్వే, రేర్ ఎర్త్ మాగ్నెట్ కారిడార్ల ఏర్పాటు వల్ల ఏపీకి భారీగా పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. 'ఉడాన్' పథకం ద్వారా సామాన్యుడికి విమాన ప్రయాణం చేరువయ్యిందని, విమాన విడిభాగాల దిగుమతిపై సుంకాల తొలగింపుతో స్వదేశీ తయారీ రంగానికి ఊతం లభిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితర నేతలు పాల్గొన్నారు.

## బొబ్బిలంక హైస్కూల్‌లో బాల్య వివాహాలపై న్యాయ అవగాహన



**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 7, జనసముద్రం న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు బొబ్బిలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు, ఉచిత న్యాయ సహాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జక్కంశెట్టి మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్య వివాహ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని, ఉచిత న్యాయ సహాయాన్ని ఎలా పొందాలో వివరించారు. లీగల్ ఎయిడ్ సభ్యులు గమిని ఉదయ్ కుమార్, నూలు విలియం చెర్రీలు బాలికల సమస్యలు, ప్రభుత్వం కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్ల వినియోగంపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోలా సత్యనారాయణ, ప్యారా లీగల్ వాలంటీర్లు వసంత రాయుడు, పి.శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 7, జనసముద్రం న్యూస్ :**
ఫిబ్రవరి 26 నుండి మార్చి 4 వరకు జరగనున్న కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దివ్య కళ్యాణ మహోత్సవాలను గతంలో కంటే అత్యంత వైభవంగా నిర్వహించాలనిరాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు.



ఈ ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ కమిటీ, అన్నవరం దేవస్థానం అధికారులు మరియు వివిధ ప్రభుత్వ శాఖలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎండల తీవ్రత దృష్ట్యా తాగునీటి సరఫరాలో లోటు లేకుండా చూడాలని, దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం తరపున మరియు వ్యక్తిగతంగా పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కోరుకొండ బస్ స్టాండ్ నుండి ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులను త్వరలోనే ప్రారంభించి, 2027 కళ్యాణోత్సవం నాటికి పూర్తి చేస్తామని ప్రకటించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పోలీస్, ఎండోమెంట్ అధికారులు మరియు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా వైఫల్యాలను సరిదిద్ది, అభివృద్ధి బాటలో పయనిస్తున్నాం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 7, జనసముద్రం న్యూస్ :**
గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలు, సంక్షేమ పథకాల్లో జరిగిన తప్పులను తమ ప్రభుత్వం సరిదిద్దుతోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక 1వ డివిజన్ సుబ్బారావు పేటలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి మాట్లాడుతూ 1వ డివిజన్‌లో ఇప్పటికే 80 లక్షల అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మరో 80 లక్షల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని వెల్లడించారు. అర్హులైన వారికి త్వరలోనే కొత్త పెన్షన్లు, టిడ్కో ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గతంలో ఓట్ల కోసం ఇచ్చిన 'దొంగ పట్టాల'ను సరిచేసి, నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉచిత బస్సు, దీపం పథకం వంటి సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వంలో పెన్షన్లు కోల్పోయిన వారి జాబితాను కూడా రివ్యూ చేస్తున్నామని తెలిపారు. ప్రతి శుక్రవారం వార్డు స్థాయి సమావేశాలు నిర్వహిస్తామని, అధికారులు సక్రమంగా పనిచేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని డబుల్ ఇంజన్ సర్కార్ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గన్ని కృష్ణ, మజ్జి రాంబాబు, కడలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాల నమూనాగా ఘాట్ల అభివృద్ధి: కలెక్టర్ కీర్తి చేకూరి

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 7, జనసముద్రం న్యూస్ :**
మహా గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని స్నాన ఘాట్లన్నింటినీ ఒకే ఆకృతిలో తీర్చిదిద్దేలా 'మోడల్ ఘాట్' నమూనాను సిద్ధం చేయాలనికలెక్టర్‌కీర్తిచేకూరి అధికారులను ఆదేశించారు. శనివారం ఎస్పీ డి. నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి ధవళేశ్వరం నుండి పుష్కర్ ఘాట్ వరకు క్షేత్రస్థాయిలో ఆమె పర్యటించారు. రానున్న శివరాత్రి ఏర్పాట్లను పుష్కరాలకు తొలి 'ట్రైల్ రన్'గా భావించి పనులు చేపట్టాలి. ఒక మోడల్ ఘాట్‌ను నిర్మించి, జిల్లాలోని మిగిలిన ఘాట్లన్నీ అదే నమూనాలో ఉండేలా ఇరిగేషన్, నగరపాలక సంస్థలు సమన్వయం చేసుకోవాలని, ప్రముఖుల రాకతో సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని. పకడ్బందీగా క్రౌడ్ మేనేజ్‌మెంట్,



రూట్ మ్యాప్ అమలు చేయాలని ఎస్పీ సూచించారు. ఘాట్ల వెంబడి పరిశుభ్రతతో పాటు పచ్చదనాన్ని (గ్రీనరీ) పెంచనున్నట్లు కమిషనర్ తెలిపారు.
ఈ పర్యటనలో ఇరిగేషన్ ఎస్ఈ గోపినాథ్, టూరిజం ఆర్డీ మూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.

## మహాత్ముడి పేరు మార్చడం సరికాదు - జి వి హర్ష కుమార్

**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 7, జనసముద్రం న్యూస్ :**
సీతానగరంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమం నందు శనివారం మాజీ ఎంపీ జి వి హర్ష కుమార్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ముందుగా హర్ష కుమార్ గాంధీజీ విగ్రహానికినివాళులర్పించి,ఆశ్రమాన్నిపరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ లబ్ధిదారులతో సమావేశమై అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో తీసుకురాదలచిన మార్పులపై మాజీ ఎంపీ జి.వి. హర్షకుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న MGNREGA స్థానంలో ప్రతిపాదిస్తున్న VB`G RAM G విధానం వల్ల 'పని హక్కు'కు భంగం కలిగే ప్రమాదం ఉందని ఆయన వివరించారు. అభివృద్ధి పేరుతో కూలీల పొట్ట కొట్టే ప్రయత్నాలను అడ్డుకుంటామని, 100 రోజుల పని దినాలు, సకాలంలో వేతనాల కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన







మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేదలకు ఎంతో ఆసరాగా ఉంటూ ఎన్నో కుటుంబాలకు మేలు చేసిందన్నారు. అలాంటి పథకాన్ని ప్రస్తుత కేంద్రప్రభుత్వం ఖూనీ చేస్తోందని విమర్శించారు.
ఈ పథకాన్ని నిలిపివేయాలని కుట్రలు చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి నెలనెలా అప్పులు చేస్తోందని, మరి ఏ విధంగా 40 శాతం నిధులు రాష్ట్రప్రభుత్వం భరించగలదని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకంలో గ్రామసభల ద్వారా గ్రామాలకు ఏం కావాలనే నిర్ణయం తీసుకునేవారని, కొత్త చట్టంలో గ్రామాల్లో చేపట్టే పనులు ఢిల్లీలో నిర్ణయిస్తారట అని ఎద్దేవా చేశారు.
జిల్లా నుంచి వలసలు పెరిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అనంతరం పోస్టర్ ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జి వి శ్రీరాజ్, సిపిఐ ఎంఎల్ పలివెల వీరబాబు, పి వెంకటేశులు, మెర్త అబ్బులు, రంగ శ్రీను, నక్క విజయ్ కుమార్, సూరిబాబు, మట్ట రాము తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పర్యాటక రంగంలో స్వర్ణయుగం: మంత్రి కందుల దుర్గేష్



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 7, జనసముద్రం న్యూస్ :**
2024-26 మధ్యకాలం ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి "స్వర్ణయుగం" అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు.
శనివారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ లక్ష్యాలను మరియు సాధించిన విజయాలను వివరించారు. గత 20 నెలల్లో పర్యాటక రంగంలో 30వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగా, దీని ద్వారా 1.22 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. "హెల్తీ, వెల్తీ, హ్యాపీ" నినాదంతో ఏపీని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, రాష్ట్రంలో 7 యాంకర్ హబ్‌లు, 25 థీమాటిక్ సర్క్యూట్లు అభివృద్ధి చేస్తున్నారు. హయత్, తాజ్ వంటి అంతర్జాతీయ స్టార్ హోటళ్లు ఏపీలో నిర్మాణాలకు ముందుకు వచ్చాయి.
సీప్లేన్ సేవలు, హౌస్ బోట్లు (కేరళ తరహాలో), అడ్వెంచర్ టూరిజం మరియు 21 పుణ్యక్షేత్రాలలో టెంట్ సిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. తన నియోజకవర్గమైన నిడదవోలును 500 కోట్లతో సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పర్యాటక రంగం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ, ప్రతి కుటుంబానికి ఒక పర్యాటక ఉద్యోగం కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు.



# పేరూరుపాడు లో లోపించిన పరిసరాల పరిశుభ్రత : పులిమల రూబెన్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, బొల్లాపల్లి మండలం, ఫిబ్రవరి 7;**

5/2/20206 నాడు ఉదయం 10.00 గంటలకు గ్రామ సందర్శనలో భాగంగా పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం పేరూరుపాడు గ్రామాన్ని కొంతమంది గ్రామస్థులతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ సందర్శించడం జరిగింది.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

గ్రామంలో పరిసరాల పరిశుభ్రత అనే మాట మాట్లాడాలంటే చాలా పెద్దమాట ఔతుంది ఆ మాటకొస్తే పరిసరాల పరిశుభ్రత గురించి మాట్లాడడం తప్పు ఔతుందేమో అనుకోవాల్సిన పరిస్థితి. గతం లోకూడా రఒకసారి గ్రామాన్ని సందర్శించి గ్రామ సమస్యలను, పరిశుభ్రత బాగా లేదన్న విషయం, కుక్కలు కోతుల బెడదకు సంబందించిన విషయం సమాచార మాధ్యమం ద్వారా బయటి సమాజానికి తెలియ జేయడం జరిగింది. అధికారులెవరికి అర్ధమైనట్లుగా లేదు. 300 వందలకు పైగా కుక్కలున్నాయని, అవి కరిస్తే పనులు మానుకొని ఆసుపత్రుల చుట్టూ తిరగాలని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. ఊరునిండా కోతులు ఉన్నాయి. పిల్లలు పాఠశాలకు వెళ్లాలన్నా, స్త్రీలు బయటకు వెళ్లాలన్నా భయం భయంగా వెళ్లాల్సిన పరిస్థితి. ఇక పారిశుద్యం విషయానికోస్తే పరిశుభ్రత లేదనే అనుకోవాలి. మురుగు నీరు ఎటూ వెళ్లే మార్గం లేదు ఎస్సీ కాలనీ లో నైతే అసలు డ్రైనేజి వ్యవస్థే లేదు. ఇదిలావుంటే 5/2/2026 వ





స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని ఆరోగ్యకరమైనా సమాజం దిశగా ప్రతి నెలలో మొదటిగురువారం పేరూరుపాడు గ్రామపంచాయతీ బొల్లాపల్లి మండలం పల్నాడుజిల్లా అని ఒక బ్యానర్ ప్రదర్శనతో 11.30ని.ల కి మీటింగ్ జరిగింది. పట్టుమని 10 మంది కూడా లేని మీటింగులో స్వర్ణ గ్రామ- ఆరోగ్య దర్శిని లో ఆరోగ్యకరమైన సమాజం దిశగా ఏం జరిగిందో అర్థం కాలేదు. అసలు అక్కడ ఏం జరుతుందో కుడా గ్రామస్థులకు ఎవరికీ తెలియదు. పిలిచినప్పుడు తప్పదు కదా అనుకునే ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు, అంగీన్వాడీ వర్కర్లు తప్ప స్వర్ణ గ్రామ- ఆరోగ్య దర్శిని కార్యక్రమం ఎవరికీ పట్టలేదు. మెడికల్ ఆఫీసర్ ఇప్పుడే వెళ్లారన్నారు. ఇటువంటి విధానాలు ప్రజల



ఆరోగ్యాన్ని బంగారంతో పోల్చుకునేందుకు పనికొస్తాయా అని కూటమి ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. సామాన్య ప్రజలకు ఏ రకంగా కుడా అందుబాటులో లేని స్వర్ణాన్ని అంటే బంగారాన్నిగ్రామప్రజలఆరోగ్యంతోపోల్చుకోవడానికి గాని లేక ప్రళయం ఆరోగ్యాన్నే స్వర్ణం తో పోల్చుకోవడానికి ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో ఎవరైనా చెప్పగలరా అని అడుగుతున్ననన్నారు. స్వర్ణం దిశగా ఆశలు పెంచకుండా నిజం దిశగా నడిచి ప్రజల ఆరోగ్యం పట్ల కనీస బాధ్యతలు చేపట్టి, అనారోగ్యానికి ప్రధాన కారణమైన డ్రైనేజి వ్యవస్థను యుద్ధప్రాతిపదికన బాగుచేసే పనలు చేపట్టి గ్రామ ప్రజలు చెల్లిస్తున్న పన్నులకైనా న్యాయం చెయ్యాలని కూటమి ప్రభుత్వాన్ని మరీ మరీ రెండవసారి కోరుతున్నాను. లేని పక్షంలో ఈ విషయాన్ని గ్రామస్థులతో కలిసి జిల్లా కలెక్టర్ దృష్టిలోకి తీసుకొని వెళతామని పత్రికా ముఖంగా తెలియ జేయచున్నానని అని రూబెన్ చెప్పారు.

# టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సాంబార్ రాజశేఖర్ నియామకం.

**మణుగూరు:07:జనవరి:026: జనసముద్రంన్యూస్,**

మణుగూరు సింగరేణి ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 నందు ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న సాంబార్ రాజ శేఖర్ మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ సెంట్రల్ కమిటీఆర్గనైజింగ్ సెక్రటరీ గా నియమితులయ్యారు. నియామక ఉత్తర్వుల పత్రాన్ని శనివారం టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి చేతుల మీదుగా ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు సమక్షంలో ఆయనకు అందచేశారు.నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు అప్పగించిన టి బి జి కె యస్ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ కు, మంచిర్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు ప్రభుత్వ విప్, మాజీ ఎంపీ, బాల్క సుమన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ కాంతరావు కు, టి బి జి కె



యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణకు, జనరల్ సెక్రటరీ. కె. సురేందర్ రెడ్డి కు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి కి, సీనియర్ వైస్ ప్రసిడెంట్ నూనె కొమరయ్య కు మరియు మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు కు ఆయన హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, పి కె నాగరాజు, నిఖిల్, అశోక్, మహేంద్ర పాల్గొన్నారు

# తిరుమల తిరుపతి దేవస్థానం లకు కల్తీ అయింది అనేది వాస్తవం:

## ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను



**జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 7, జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జ్**

తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీ అయింది అనేది వాస్తవమని యన్ డి బి బి తన నివేదికలో స్పష్టంగా వెల్లడించిందని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు.శనివారం నాడు విజయవాడలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ , పార్టీ రాష్ట్ర నాయకులు గంజి చిరంజీవి తో కలిసి సామినేని ఉదయభాను మీడియాతో మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు అపవిత్రం అయిందని తెలిసిన వెంటనే ప్రాయశ్చిత దీక్ష చేపట్టి ప్రముఖ ఆలయాలని సందర్శించి శుద్ధి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యన్ డి బి బి తన నివేదికలో స్పష్టంగా జంతువుల అవశేషాల ద్వారా కలిసిన కల్తీ నెయ్యిని టీటీడీకీ విక్రయించారనీ పేర్కొన్నారు. తప్పు చేసి క్షమాపణ అడగకుండా బుకాయించే పరిస్థితికి వైసీపీ పార్టీ దిగజారిందని విమర్శించారు. అసలు డెయిరీ అంటేనే తెలియని వ్యక్తులకు నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ ఏ విధంగా ఇచ్చారో వైసీపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీలో అంబటి రాంబాబు, జోగి రమేష్ లాంటి నాయకులను ఉపయోగించుకొని సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ ప్రయత్నిస్తుందన్నారు.

కోట్లాదిమంది హిందువుల మనోభావాన్ని దెబ్బతీసిన పార్టీగా వైసీపీ పార్టీ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. రసాయనాల నెయ్యి ద్వారా లడ్డూలు తయారు చేశామని ఢిల్లీలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి స్పష్టంగా మీడియా సమావేశంలో వెల్లడించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు , జనసేన పార్టీ కార్పొరేటర్లు మహాదేవ అప్పాజీ , శ్రీ మరుపిళ్ల రాజేష్ , జనసేన పార్టీ నాయకులు ఎస్ ఎల్ ఎన్ మూర్తి , అత్తులూరి పెదబాబు, మద్దిల రామకృష్ణ, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.




# మార్చి 31లోపు రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ నూతన టెర్మినల్ పూర్తి: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 7, జనసముద్రం న్యూస్ :**

రాజమండ్రి విమానాశ్రయంలో నిర్మాణంలో ఉన్న నూతన టెర్మినల్ భవన పనులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం పరిశీలించారు. అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. నూతన టెర్మినల్ పనులను మార్చి 31లోపు పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, రాజమహేంద్రవరం సాంస్కృతిక వారసత్వం ప్రతిబింబించేలా ఆధునిక సౌకర్యాలతో ఈ టెర్మినల్‌ను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే పర్యాటకం, ఆర్థిక వృద్ధి పెరుగుతుందని, త్వరలో మరిన్ని విమాన సర్వీసులు ప్రారంభిస్తామని మంత్రి స్పష్టం చేశారు.



పర్యావరణం: విమానాశ్రయ ప్రాంగణంలో 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా మంత్రి మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ మరియు విమానాశ్రయ అధికారులు పాల్గొన్నారు.

# మాచర్ల అభివృద్ధి బాటలో మరో కీలక అడుగు.. 9వ వార్డులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం





**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 7;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో అభివృద్ధి బాటలో మరో కీలక అడుగు పడింది. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృషితో... 9వ వార్డులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్, మున్సిపల్ కమీషనర్ వేణు బాబు , ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్, మాచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్చు క్రాంతి కుమార్, జనసేన నాయకులు లాలా కృష్ణ, షేక్ మదీనా పలువురు టిడిపి నాయకులు,జనసేన నాయకులు, బిజేపి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత బూత్ ఇంచార్జ్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 4వ తరగతి బాలికతో అసభ్య ప్రవర్తన

- నిందిత ఉపాధ్యాయుడికి గ్రామస్థుల దేహశుద్ధి
- ఉద్యోగం నుంచి తొలగించి కఠిన శిక్ష విధించాలంటూ డిమాండ్

**చింతపల్లి ఫిబ్రవరి 7 జనసముద్రం న్యూస్**

చింతపల్లి మండలం గోడుకొండ్ల మాల్ వెంకటేశ్వర్ నగరం లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రతిరోజు మద్యం సేవించి ప్రాథమిక పాఠశాలకు వచ్చి విద్యార్థినిలను వేధించడం జరుగుతుంది. అదేవిధంగా శనివారం రోజు పాఠశాలకు వచ్చి నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపింది.

ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిందిత ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు.పాఠశాల అనేది విద్యకు ఆలయమని, అలాంటి చోట్ల పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడడం అత్యంత దుర్మార్గమని గ్రామస్థులు మండిపడ్డారు. ఇలాంటి వికృత మనస్తత్వం కలిగిన ఉపాధ్యాయులను వెంటనే ఉద్యోగం



నుంచి పూర్తిగా తొలగించి, చట్టపరంగా కఠినమైన శిక్ష తప్పకుండావిధించాలని వారు డిమాండ్ చేశారు.

చిన్నారుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు అనంతరం నిందితుడిని పోలీసులకు అప్పగించారు




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram